https://www.sreechakranews.com

# శ్రీచక్ర



SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 |సంచిక 318 |కర్నూలు|ఆదివారం 31 మార్చి 2024
పేజీలు 8 | వెల రూ.5.00

Published From Kurnool | Vijayawada | Ananthapuram | Kadapa | Chittor | Nellure | Prakasham | East Godavali | West Godavari | Hyderabad



2లో

## బిఆర్ఎస్‌కు పట్టిన గతే వైసిపికి

ఎన్నికల తరవాత తట్టాబుట్టా సర్దుకోవాల్సిందే

టిడిపి నేత బుద్దా వెంకన్న విమర్శలు



2లో

## కాంగ్రెస్ రాగానే 9 గ్యారెంటీల అమలు

గడపగడపకు కార్యక్రమాన్ని ప్రారంభించిన షర్మిల



2లో

## గతానికి భిన్నంగా అన్నీ మారుతున్నాయి..

సీఎం జగన్ ట్వీట్



# దిగ్విజయంగా మేమంతా సిద్ధం

నాలుగోరోజు కర్నూలు జిల్లాలో పర్యటన

ప్రజలతో నేరుగా ముచ్చటించిన సిఎం జగన్

పెన్షన్లు ఎక్కడా లేని విధంగా ఇస్తున్నామని వెల్లడి





కర్నూలు,మార్చి30 (శ్రీచక్ర)
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర దిగ్విజయంగా కొనసాగు తోంది. నాలుగో రోజు యాత్రలో భాగంగా కర్నూలు జిల్లా తుగ్గలి, రాతన గ్రామ ప్రజలతో ముఖ్యమంత్రి జగన్ ముచ్చటించారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను వివరించారు. అలాగే లబ్దిదారులతో ముచ్చటించి వారి అభిప్రాయాలను, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడు తూ... ఫింఛన్ కోసం రెండు మూడు రోజులు బయట ఉండేవాళ్లం. గతంలో మా వికలాంగుల్లోనే వైకల్యానికి పర్సెంటేజ్ ప్రకారం తేడా చూపించేవాళ్లు.

మిగతా 2లో



## ఒకే వేదికపైకి బైడెన్, క్లింటన్, ఒబామా!

న్యూయార్క్: (శ్రీచక్ర) డెమోక్రాటిక్ పార్టీ తరపున మరోసారి అధ్యక్ష రేసులో ఉన్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నిధుల సేకరణ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది.గురువారం రాత్రి న్యూయార్క్‌లోని రేడియో సిటీ మ్యూజిక్ హాల్‌లో జరిగిన ఈ కార్యమానికి మాజీ అధ్యక్షులు బరాక్ ఒబామా, బిల్ క్లింటన్ హాజరయ్యారు.బైడెన్‌కు ఏకంగా 26 మిలియన్ డాలర్ల (సుమారు రూ.216 కోట్లు) పైచిలుకు నిధులు సమకూరాయి. అమెరికా అధ్యక్ష ప్రచారంలో ఒక్క కార్యక్రమంలో ఇంత భారీ విరాళాలు రావడం ఇదే తొలిసారి!

## బాలశౌరికే దక్కిన బందరు లడ్డు

జనసేన అభ్యర్థిగా పేరు ఖరారు

పవన్ కళ్యాణ్ తుది నిర్ణయం



అమరావతి,మార్చి30 (శ్రీచక్ర)
ఏపీలో జరుగనున్న అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు అన్ని పార్టీలు ఒకటి, రెండు మినహా దాదాపు అభ్యర్థుల అందరి పేర్లను ఖరారు చేశాయి. దీంట్లో భాగంగా జనసేన మరో ఎంపీ స్థానానికి అభ్యర్థిపేరును

2లో

## విశాఖలో వైకాపా భూకబ్జాలు

వైసిపి నేతల తీరుపై మండిపడ్డ పాల్



# పవన్ కళ్యాణ్ వారాహికి అనుమతి నిరాకరణ

## అధికారుల తీరుతో పవన్ ఆసహనం



కాకినాడ,మార్చి30 (శ్రీచక్ర)
కాకినాడలో బహిరంగ సభ పాల్గొనేందుకు వారాహి వాహనంలో వెళ్లాలనుకున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు అధికారులు అనుమతి లభించలేదు. ప్రతి సభలోనూ ఈ వాహ నాన్ని వినియోగిస్తున్నారు కాబట్టి. అదే సెంటిమెంట్‌ని కాకినాడ సభ లోనూ రిపీట్ చేయాలని భావించారు. ఆ వాహనంపై ఎక్కి, సభలో ప్రసంగించాలని నిర్ణయిం చారు. కానీ.. అధికారులు రంగంలోకి దిగి, వారాహి వినియోగానికి పర్మిషన్ ఇవ్వలేదు. తాము వారాహికి అను మతులు ఇవ్వలేమని, చిన్నపాటి డీసీ ఎంకి మాత్రమే అనుమతి ఇస్తామని అధికారులు తెలిపారు. ఎందుకని జనసేన నేతలు ప్రశ్నించగా.. అందుకు సరైన సమాధానం ఇవ్వలేదు. తాము ఎట్టి పరిస్థితుల్లోనూ వారాహికి పర్మిషన్ ఇవ్వలేమని చెప్పారు. చివరికి ప్రయోజనం లేదనుకున్న పవన్ కళ్యాణ్.. వారాహిని పక్కన పెట్టేయాల్సి వచ్చింది. హోటల్ నుంచి బహిరంగ సభ వేదిక వద్దకు నేరుగా వెళ్లిపోయారు. ఇది అధికార వైసీపీ ఆడుతున్న జగన్నాటకమని అర్థం చేసుకొని, పవన్ వేరే వాహనంలో వెళ్లారు. నిజానికి.. వారాహిలో వెళ్తే, పురోహూతిక అమ్మవారి ఆలయంలో పూజలు నిర్వహించాలని పవన్ భావించారు. కానీ.. వారాహికి అనుమతి ఇవ్వకపోవడంతో, పూజలు రద్దు చేసుకొని, సభకు బయలుదేరారు. తప్పని పరిస్థితిలో మరో వాహనం ఎక్కి, పవన్ తన ప్రసంగాన్ని కొనసాగించాల్సి వచ్చింది.

# దిగ్విజయంగా మేమంతా సిద్ధం యాత్ర

(మొదటి పేజీ (తరువాయి)



జగనన్న వచ్చాక ఆ తేడా లేకుండా మూడువేల పెన్షన్ ఇస్తున్నారు. అందుకు మీకు ధన్యవాదాలు అని అన్నారు. మన ప్రభుత్వం రాకమునుపు ఐదేళ్ల చంద్రబాబు పాలనలో 4సం.ల 10 నెలలు పెన్షన్ – రూ.1000. మీ బిడ్డ హయాంలో పెన్షన్ రూ.2 వేల నుండి రూ.3వేలకు పెంచుకుంటూ వెళ్లాం. దేశం మొత్తంలోనే మూడు వేల పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం దేశంలోనే ఇంకొక్కటి లేదు. మన రాష్ట్రంలో పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్నది సంవత్సరానికి 24,000 కోట్ల రూపాయిలు. మన తర్వాత మిగతా రాష్ట్రాలు అంటూ జగన్ వివరించారు. రెండో స్థానంలో తెలంగాణా 12వేల కోట్లు, మూడు, నాలుగు స్థానాల్లో 8వేల కోట్లు, 6 వేల కోట్లు, 4వేల కోట్లు, పెన్షన్ చూస్తే రూ.500, పక్కన ఒడిస్సాలో, ఉత్తర ప్రదేశ్ లో కూడా కేవలం రూ.500. ఒక్క మన ప్రభుత్వంలోనే అవ్వాతాతలు, వితంతువులైన అక్కచెల్లెమ్మల మీద ప్రేమ, అభిమానం చూపిస్తూ 66లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. గతంలో రాష్ట్రంలో పెన్షన్ల సంఖ్య 33 లక్షలు మాత్రమే. మనం ఇస్తున్న 66 లక్షల పెన్షన్లలో 45 లక్షలు నా అక్కచెల్లెమ్మలు, నా అవ్వాతాతలే. ఇది గుర్తించమని కోరుతున్నాను అని సీఎం వైఎస్ జగన్ అన్నారు. ఈ సందర్భంగా ఓ వికాలాంగుడు మాట్లాడుతూ..మీ ఓదార్పు యాత్ర మొదలు నేటి మేమంతా సిద్ధం యాత్ర వరకూ 100 కార్యక్రమాల్లో నే పాల్గొన్నాను అన్నా. పోలీసులు అడ్డుపడ్డా సరే ఆగలేదు. నాకు కళ్లు లేవు అయినా నీ కళ్లతోనే నేను చూస్తున్నాను అని భావిస్తు న్నాను. ఒక్కసారి నిన్ను తాకాలని ఆశపడుతున్నాను. ఇక మా నియోజకవర్గం శింగనమలకు ఓ టిప్పర్ డ్రైవర్‌ను అభ్యర్థిగా పెట్టారని చంద్రబాబు అంటున్నాడు. టిప్పర్ వచ్చి గుద్దితే సైకిల్ ఉంటుందా? అని అడుగుతున్నాను. వైయస్సార్ కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న టిప్పర్ డ్రైవర్‌కి చంద్రబాబు భయప ˇడుతున్నాడు అంటే మా వీరాంజనేయులు గెలుపు ఖాయం అయినట్టే అని చెబుతున్నా. నాకు కనిపించదు. కానీ బాబుకు కనిప స్తుంది కదా.,.. చంద్రబాబూ...నువు చూడు.. .. రేపు శింగనమలలో జూన్ 4వ తారీకున గెలిచి, జెండా ఎగరేసి, జగనన్నకు నేనే స్వయంగా స్వాగతం పలుకుతాను అన్నాడు. అన్నా నేను ట్రాన్స్ కోలో పనిచేసేవాడిని. ఒక ప్రమాదంలో పైనుంచి పడి నడుం విరిగింది. డ్రోన్ సభలో నన్ను పిలిచి మీరు ఐదు లక్షలు సహాయం అందించారు. మా నాన్నకు 3వేలు పెన్షన్ అందిస్తున్నారు. మీ మేలు మరిచిపోలేను. మిమ్మల్ని చూసేందుకే నా కుటుంబం అంతా ఇక్కడకు ఉదయం 6 గంటలకే వచ్చి ఎదురు చూస్తున్నా అని మరొకరు అన్నారు. రెండేళ్ల క్రితం మా నాన్నగారికి రెండు కిడ్నీల్ ఫెయిల్ అయ్యాయి. డయాలసిస్ చేయాలని చెప్పారు. నంద్యాల, కర్నూల్ లో పెద్ద హాస్పటల్ అనడంతో గౌరీగోపాల్ హాస్పటల్ లో డయాలసిస్ చేయించుకోమన్నారు. ఆ ఆసుపత్రి పేరు ఎందుకు చెబుతున్నామంటే ఎంతో డబ్బు ఉంటేనో,
బాగా పెద్దవాళ్లు అయితేనో మాత్రమే అక్కడ వైద్యం చేయించుకోగలరు అంటారు. అలాంటి ఆసుపత్రిలో మా నాన్నకు డయాలసిస్ జరిగింది.
అది ఆరోగ్యశ్రీ వల్లే సాధ్యం అయ్యింది. దాని తర్వాత మా నాన్నకు కిడ్నీ మార్పిడి చికిత్సను కూడా ఆరోగ్యశ్రీ ద్వారా ఒక్కరూపాయి ఖర్చు లేకుండా చేయించుకోగలిగాం. ఆరోగ్య శ్రీ తరపున అధికారులు మాకు వెన్నంటి ఉండి ఎంతో సాయం చేసారు. మీరు మా ఇంటి పెద్దగా మాకు అన్నీ చేసారు. అందుకే మిమ్మలన్నే మా పెద్దన్నగా భావిస్తున్నాను అని జనార్ధన్ రెడ్డి అనే వ్యక్తి అన్నాడు. జగనన్నా మేము రైతులం.

నీవు ఇస్తున్న రైతు భరోసా డబ్బును విత్తనాలకు, ఎరువులకు ఉపయోగిం చుకుంటున్నాం. ఇంటిపట్టా ద్వారా సొంత ఇంటి కల నెరవేరింది. మా పిల్లల చదువుల కోసం అమ్మఒడి ఇస్తున్నారు.

# ఏపిలో అవినీతి పాలనను అంతమొందించాలి

### అందుకే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీలోకి దిగా

### కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తా

### రాజంపేట బిజెపి అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి

చిత్తూరు,మార్చి30 రాజంపేట పార్లమెంట్ పరిదిలో ఎంపితో పాటు, కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానని ఉమ్మడి ఎపి మాజీ సిఎం,బీజేపీ నేత కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎక్కడ ఎవరు పోటీ చేయాలన్నది టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి నిర్ణయించిందని కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాజంపేట పార్లమెంట్ స్థానంతోపాటు దాని పరిధిలోని ఎమ్మెల్యే సీట్లు గెలుచుకోవడానికి అందరం కలిసికట్టుగా పని చేస్తామని చెప్పారు. రాజంపేట ఎంపీతోపాటు పార్లమెంట్ పరిధిలోని కూటమి ఎమ్మెల్యేందరం ఘనవిజ యం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్లో ఐదేళ్లలో ఏం జరిగిందో నా కంటే మీకే బాగా తెలుసు. 2014 తర్వాత మళ్లీ నేను ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రధాన కారణం అవినీతిని మట్టి కరిపించడానికని అన్నారు. నరేంద్ర మోదీ 10 సంవత్సరాలు ప్రధానిగా, 12 సంవత్సరాలు గుజరాత్ సీఎం మచ్చలేని నేతగా ఎదిగారని అన్నారు. ప్రజల కోసం ఏ రోజు కూడా సెలవు తీసుకోకుండా దేశం కోసం దేశ ప్రజల కోసం కృషి చేస్తున్న శ్రమజీవి. ప్రపంచ దేశాల్లో గర్వించదగ్గ వ్యక్తి మోదీ. ఐదు ఇస్లామిక్ దేశాలలో ప్రతిష్టాత్మకమైన పురస్కారాలు అందుకున్న వ్యక్తి మోదీ. విభజనతో ఆంధ్రప్రదేశ్‌కు నష్టం జరుగుతుందని మోదీ ముందే చెప్పారు. గత ఐదు సంవత్సరాల నుంచి ఏపీ ఆర్థికంగా పూర్తిగా దివాలా తీసింది. ప్రతి నెల ఆర్బీఐ, కేంద్రం నుంచి అప్పు తీసుకోకపోతే రాష్ట్రంలో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్లడం కోసం మేము కలిశాం. రాజంపేట పార్లమెంట్ పరిధిలోని 7 నియోజకవర్గాల్లో గల ప్రజలు మాకు పూర్తి మద్దతు ఇవ్వాలి. పెద్దిరెడ్డి కుటుంబం ఒక చిన్న కాంట్రాక్టర్‌గా ప్రారం భమై ప్రభుత్వం, రాజకీయాల్లో ఉంటూ... ప్రబ త్వాన్ని మోసం చేస్తూ డబ్బులు సంపాదిస్తు న్నారు.2019 నుంచి పాలు, మామిడిపండు వ్యాపారంతో ప్రజల నోరుకొట్టారు. ఇసుక, మద్యం, గనులు, భూములు కొల్లగొట్టి దోచేశారు. అడ్డు వచ్చిన వారిపై దొంగ పోలీసు కేసులు పెట్టి దౌర్జన్యకరమైన వాతావరణం సృష్టించారు. తిరుపతి ఉప ఎన్నిక సమయంలో 35 వేల దొంగ ఓటర్ కార్డులు సృష్టించారు. ప్రజా ప్రతినిధులు ఏమి చేయకూడదో అదే చేశారు. దీంతో కలెక్టర్లు పోలీసు అధికారులు సస్పెండ్ అయ్యారు. ఎలక్షన్ కమిషన్ సీబీఐతో విచారణ జరిపించాలి.

# గతానికి భిన్నంగా అన్నీ మారుతున్నాయి

### – సీఎం జగన్ ట్వీట్

తాడేపల్లి: "మన గ్రామంలో వ్యవసాయం మారింది.. వైద్యం మారింది.. స్కూళ్లు మారాయి. గతానికి భిన్నంగా అన్నీ మారుతున్నాయి" అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు.'పేదోళ్ల బతుకులు మారాలంటే జరుగుతున్న ఈ మార్పులు కొనసాగడం చాలా అవసరం. ఈ ఎన్నికల్లో మనం వేసే ఓటు జరుగుతున్న ఈ మార్పుని కొనసాగించడం కోసం వేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆలోచన చేయండి" అని సీఎం జగన్ పేర్కొన్నారు.

# అద్దె భత్యం కోసం అడ్డదారులు..

### ఆ ఉద్యోగులపై ఐటీ శాఖ నజర్!

దిల్లీ: దేశంలో మరో కొత్త తరహా మోసం వెలుగు చూసింది. ఇంటి అద్దె భత్యం కోసం కొందరు అడ్డదారులు తొక్కుతున్న వైనాన్ని ఆదాయపు పన్ను శాఖ గుర్తించింది.ఆదాయపు పన్ను మినహాయింపు కోసం పాన్ కార్డులను అనధికారికంగా ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నట్లు తేలింది. అద్దె ఇంట్లో నివసించనప్పటికీ.. కేవలం పన్ను నుంచి తప్పించుకోవడం కోసం ఇతరుల పాన్ కార్డులను అనధికారికంగా ఉపయోగిస్తున్నట్లు గుర్తించింది. ఇలా సుమారు 8–10 వేల కేసులను గుర్తించినట్లు ఐటీ శాఖ వర్గాలు తెలిపినట్లు ఓ ఆంగ్ల పత్రిక పేర్కొంది.హెచ్‌ఆర్‌ఏ అనేది వేతనంలో భాగంగా ఉంటుంది.
అద్దె ఇంట్లో ఉంటున్నవారు రెంటల్ అగ్రిమెంట్ చూపించి పన్ను మినహాయింపు పొందొచ్చు. కొందరు వ్యక్తులు తాము అద్దెకు లేకపోయినా అద్దె చెల్లిస్తున్నట్లు పేర్కొనడం వెలుగుచూసింది. ఇందుకోసం వారు ఇతరుల పాన్ కార్డులను అనధికారికంగా వినియోగిస్తున్నట్లు తేలింది. అంటే పాన్ కార్డుదారుడికి తన పేరుమీద అద్దె అదాయం వస్తున్నట్లు కూడా తెలీదన్నమాట. కోటి రూపాయల రెంట్ రిసిప్ట్‌ను ఓ వ్యక్తి పెట్టడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని ఐటీ శాఖ వర్గాలు తెలిపాయి. సదరు పాన్ కార్డుదారుడిని ఆరా తీస్తే తనకూ ఎలాంటి అద్దె రావడం లేదని పేర్కొనడంతో ఈ వ్యవహారం బట్టబయలైంది.
ఆదాయపు పన్ను మినహాయింపు కోసమే కొందరు ఉద్యోగులు ఈ తరహాలో అడ్డదారులు తొక్కుతున్నట్లు తెలిసింది. పాన్ కార్డు ఇలా దుర్వినియోగం అవుతుండడంతో ఆదాయపు పన్ను శాఖ దర్యాప్తునకు సిద్ధమైంది.
ఎవరైతే తప్పుడు ట్యాక్స్ క్లెయిమ్‌లు దాఖలు చేశారో వారిపై గురి పెట్టనుందని ఆ శాఖ వర్గాలు తెలిపాయి. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటారా? లేదా? అన్నది తెలియాల్సిఉంది.

# బిఆర్ఎస్‌కు పట్టిన గతే వైసిపికి

అమరావతి,మార్చి30 వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి నేతలు అధికార నేతలపై విమర్శల అస్త్రాలు సంధిస్తున్నారు. తాజాగా టీడీపీ సీనియర్ లీడర్ బుద్దా వెంకన్న సీఎం జగన్ పై ఫైర్ అయ్యారు. ఈ ఎన్నికల తర్వాత వైసీపీకి తెలంగాణలో బీఆర్ఎస్ కు పట్టిన గతే పడుతుందని మండిపడ్డారు. చంద్రబాబుకు దైవశక్తి అనుకూలిస్తుందని.. చంద్రబాబు జైలుకెళ్తే చులకనగా మాట్లాడిన కేసీఆర్ కుటుంబం ఇప్పుడు ఇబ్బందులు ఎదుర్కొంటోందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో 39 సీట్లు కైవసం చేసుకున్న బీఆర్ఎస్ ఇబ్బందులు పడుతోందని కానీ గత ఎన్నికల్లో 23 సీట్లు వచ్చిన తాము మాత్రం గెలవబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు పేదల ఆశీస్సులున్నాయి. జగన్ పేదల ద్రోహి. చంద్రబాబు తెచ్చిన అన్న క్యాంటీన్లను జగన్ రద్దు చేశారు. పేదల కడుపు నింపడానికి అన్న క్యాంటీన్లు పెట్టాం. కేవలం రూ. 5కే టిఫిన్, భోజనం పెట్టే క్యాంటీన్లు రద్దు చేశారు ప్రస్తుత సీఎం. పేదలకు చంద్రబాబు అన్నం పెడితే జగన్ కడుపు కాలుస్తున్నారు. ఆయనేమో రూ. 2 లక్షలు షర్ట్, రూ. 1 లక్ష చెప్పులు ఉపయోగిస్తారు. మరోసారి జగన్ కు ఓటేస్తే ఏపీని హోల్ సేల్ గా అమ్మేస్తారు. జగన్ తన పిల్లలను లండన్ లో చదివిస్తూ పేదల పిల్లలకు విదేశీ విద్యను దూరం చేశారు. జే–బ్రాండ్ల మద్యంతో సుమారు రూ.35 లక్షల మంది పేదల ఆరోగ్యం క్షీణించేలా చేశారు.

# కాంగ్రెస్ రాగానే 9 గ్యారెంటీల అమలు

విజయవాడ,మార్చి30 కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే 9 గ్యారెంటీలు అమలు చేస్తామని ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల రెడ్డి ప్రకటించారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి శనివారం నాడు ప్రారంభించారు. 9 గ్యారెంటీలకు సంబంధించిన కరపత్రం, డోర్ స్టిక్కర్ ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు 15 వందల అప్లికేషన్లు వచ్చాయని వివరించారు. దరఖాస్తు చేసుకున్న వారిపై సర్వే చేసి, రాష్ట్ర నాయకుల అభిప్రాయాలు తీసుకొని ఎంపిక చేస్తున్నామని పేర్కొన్నారు. 'కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజల్లో ఒక నమ్మకం. రాష్ట్రానికి హోదా రావాలి. ఇప్పటికీ విభజన హామీలు అమలు కావడం లేదు. చంద్రబాబు బీజేపీతో 2014లో పొత్తు పెట్టుకొని విడాకులు తీసుకున్నారు. ఇప్పుడు మళ్లీ పొత్తు పెట్టుకున్నారు. జగన్‌ను నిర్మలా సీతారామన్ మోదీకి దత్తపుత్రుడు అన్నారు. ఒకరిది బహిరంగ పొత్తు.. మరొకరిది రహస్య పొత్తు. బాబుకి, జగన్ ఓటేస్తే బీజేపీకే ఓటు అని అర్థం అయ్యేలా చెప్పాలి.
బీజేపీ అంటే బాబు, జగన్, పవన్ అని చెప్పాలి. ప్రత్యేక హోదా 10 ఏళ్లు కావాలని బాబు మోసం చేశాడు. అధికారం అనుభవించి రాష్ట్ర ప్రజలను మోసం చేశాడు

. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజీనామాలు చేద్దాం అని చెప్పిన జగన్ ప్రజలను మోసం చేశాడు. హోదా వచ్చి ఉంటే రాష్ట్రం అభివృద్ధి జరిగి ఉండేది. వేల సంఖ్యలో పరిశ్రమలు వచ్చేవి. రాష్ట్ర ప్రజల గౌరవాన్ని జగన్ తాకట్టు పెట్టారు. హోదా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని' షర్మిల స్పష్టం చేశారు.

# బాలశౌరికే దక్కిన బందరు లడ్డు

(మొదటి పేజీ (తరువాయి)

ప్రకటించింది. మచిలిపట్నం జనసేన ఎంపీ అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి పేరును జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ శనివారం ప్రకటించారు. ఆవనిగడ్డ, పాలకొండ స్థానాలకు అభ్యర్థులను ఖరారుచేయాల్సి ఉందని పార్టీ జనసేన రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ వెల్లడించారు. ఆవనిగడ్డ నుంచి పోటీకి ఆశావాహులు ఎక్కువ మంది ఉన్న నేపథ్యంలో అక్కడ నిర్వహించే సర్వే ప్రకారం వచ్చే నివేదిక ఆధారంగా అభ్యర్థిని ప్రకటిస్తారని తెలిపారు. 2019 ఎన్నికల్లో మచిలిపట్నంనుంచి వైసీపీ ఎంపీ అభ్యర్థిగా వల్లభనేని బాలశౌరి బరిలో దిగి విజయం సాధించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వైఖరిని నిరశిస్తూ గత నెలరోజుల క్రితం పార్టీకి బాలశౌరి రాజీనామా చేశారు.
అనంతరం ఆయన జనసేన పార్టీలో చేరారు. మచిలిపట్నం ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్ని నాని కి, ఎంపీ వల్లభనేని బాలశౌరి మధ్య చాలా కాలంగా వైరం ఉంది.
ఇక్కడి నుంచి బాలశౌరిని నిలపడమే సరైన నిర్ణయంగా భావించిన పవన్ ఆలస్యంగా నైన ఆలోచించి నిర్ణయం తీసుకున్నారని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి
. ఏపీలో టీడీపీ,జనసేన, బీజేపీ పొత్తులో భాగంగా టీడీపీ 17 ఎంపీ స్థానాలు, 144 ఎమ్మెల్యే స్థానాల్లో పోటీ చేస్తుంది. జనసేన 2 ఎంపీ, 21 ఎమ్మెల్యే, బీజేపీ 5 ఎంపీ, 10 ఎమ్మెల్యేల స్థానాల్లో పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.

# విశాఖలో వైకాపా భూకబ్జాలు

విశాఖపట్నం,మార్చి30: విశాఖలో విలువైన భూములను వైసీపీ నాయకులు కబ్జాలు చేస్తున్నారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కేఏ పాల్ ఆరోపించారు. సీబీసీఎన్సీ క్రైస్తవ భూములలో కేఏ పాల్, బాబు మోహన్ సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఎంవీవీ సత్యనారాయణ మనసు మార్చుకొని లాండ్స్‌ని బాపిస్ట్ సంఘాలకు సంబంధించిన యాజమాన్యానికి అప్పగించాలంటూ కేఏ పాల్ ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా సీబీ సీఎంసీ ల్యాండ్స్ రూ.550 కోట్లకి పైగా విలువ చేస్తాయని పేర్కొన్నారు. ఈ లాండ్స్ ను ఎంవీవీ సత్యనారాయణ కబ్జా చేసి నిర్మాణాన్ని చేపట్టారన్నారు.చట్ట విరుద్ధంగా ఈ బిల్డింగ్ కడుతున్నారని కేఏ పాల్ పేర్కొన్నారు. జగన్ అండదండలతోనే సీబీసీఎన్‌సీ ల్యాండ్స్‌లో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాల మీద కేసులు వేసి గెలిచానన్నారు. తక్షణమే భూములను వెనక్కి ఇవ్వకపోతే మీ మీద కూడా లీగల్‌గా కేసులు పెడతానని ఎంవీవీని హెచ్చరించారు. సీఎం జగన్ గంగవరం పోర్ట్ ని 600 కోట్లకు అమ్మేశారన్నారు.
'కేఏ పాల్ సత్తా ఏంటో వైసీపీ నాయకులకి తెలియడం లేదు. 7 రోజులు సమయం ఇస్తున్నా.. సీబీసీఎన్‌సీ లాండ్స్.. క్రిస్టియన్ లాండ్స్‌ని వాళ్ళకు తిరిగి ఇచ్చేయ్యాలి.. బాప్టిస్ట్ ల్యాండ్స్‌పై ఎంవీవీ సత్యనారాయణ అధికారం ఏంటి...? అని అన్నారు. నేను ఎన్నికల్లో గెలిస్తే ఉచిత విద్య, వైద్యం అందుబాటులోకి తీసుకొని వస్తాను. వరంగల్‌లో ఎంపీ అభ్యర్థిగా బాబు మోహన్‌ను పెడితే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కి.. కాంగ్రెస్ పార్టీ నాయకులకి వణుకుపుడుతోంది. అవినీతి పరులు అయిన టీడీపీ, వైసీపీ అభ్యర్థులు కావాలా లేదా ఎలాంటి అవినీతి లేని నేను కావాలా? ఓటర్లు మీరే నిర్ణయించుకోండి. సీబీసీఎన్ సీ లాండ్స్‌కి జీవీఎంసీ కట్టడాలకి పర్మిషన్ ఇచ్చినందుకు చట్టపరంగానే వెళతాం. బొత్స సత్యనారాయణ దంపతులు విజయనగరంలో అనేక కబ్జాలు చేశారు. బొత్స ఝాన్సీ విశాఖకి ఎలాంటి సేవలు చేశారో చెప్పాలి. చిట్టివలస జూట్ మిల్‌ను కూడా బొత్స కుటుంబ కబ్జా చేసింది' అని బాబు మోహన్ పేర్కొన్నారు.


# అద్దె భత్యం కోసం అడ్డదారులు

### – ఆ ఉద్యోగులపై ఐటీ శాఖ నజర్!

దిల్లీ: దేశంలో మరో కొత్త తరహా మోసం వెలుగు చూసింది. ఇంటి అద్దె భత్యం కోసం కొందరు అడ్డదారులు తొక్కుతున్న వైనాన్ని ఆదాయపు పన్ను శాఖగుర్తించింది.ఆదాయపు పన్ను మినహాయింపు కోసం పాన్ కార్డులను అనధికారికంగా ఉపయోగించి మోసాలకు పాల్పడుతున్నట్లు తేలింది. అద్దె ఇంట్లో నివసించనప్పటికీ.. కేవలం పన్ను నుంచి తప్పించుకోవడం కోసం ఇతరుల పాన్ కార్డులను అనధికారికంగా ఉపయోగిస్తున్నట్లు గుర్తించింది. ఇలా సుమారు 8–10 వేల కేసులను గుర్తించినట్లు ఐటీ శాఖ వర్గాలు తెలిపినట్లు ఓ ఆంగ్ల పత్రిక పేర్కొంది.హెచ్‌ఆర్‌ఏ అనేది వేతనంలో భాగంగా ఉంటుంది. అద్దె ఇంట్లో ఉంటున్నవారు రెంటల్ అగ్రిమెంట్ చూపించి పన్ను మినహాయింపు పొందొచ్చు. కొందరు వ్యక్తులు తాము అద్దెకు లేకపోయినా అద్దె చెల్లిస్తున్నట్లు పేర్కొనడం వెలుగుచూసింది. ఇందుకోసం వారు ఇతరుల పాన్ కార్డులను అనధికారికంగా వినియోగిస్తున్నట్లు తేలింది. అంటే పాన్ కార్డుదారుడికి తన పేరుమీద అద్దె అదాయం వస్తున్నట్లు కూడా తెలీదన్నమాట. కోటి రూపాయల రెంట్ రిసిప్ట్‌ను ఓ వ్యక్తి పెట్టడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని ఐటీ శాఖ వర్గాలు తెలిపాయి. సదరు పాన్ కార్డుదారుడిని ఆరా తీస్తే తనకూ ఎలాంటి అద్దె రావడం లేదని పేర్కొనడంతో ఈ వ్యవహారం బట్టబయలైంది.




# పాలనపై సోయిలేని సిఎం రేవంత్

పంటలు ఎండిపోయి రైతులు ఏడుస్తున్నా పట్టింపేది
కెసిఆర్ సిఎంగా ఉంటే..ఈ కష్టం వచ్చేదా
మీడియా సమావేశంలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు

నల్లగొండ,మార్చి30):ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పాలనపై సోయి లేదని మాజీ మంత్రి, సూర్యాపేట బిఆర్ఎస్ జగదీశ్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. పంటలు ఎండిపోయి రైతులు అల్లాడుతుంటే కనీసం సమీక్ష కూడా చేయడం లేదన్నారు. ఇదేనా పాలన అంటే అని విమర్శించారు. నల్గొండ జిల్లా కేంద్రంలో జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎంపీ లింగయ్య యాదవ్, ఎంపీ అభ్యర్థి కృష్ణారెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ఆదివారం నల్లగొండ జిల్లాలో పర్యటిస్తారని తెలిపారు. ఉదయం 9గంటలకు బయలుదేరి భువనగిరి మీదుగా జనగామ వెళ్తారన్నారు. మొదట దేవరప్పులలో ఎండిన పంటలను పరిశీలిస్తారని చెప్పారు. ఆ తర్వాత సూర్యాపేట జిల్లాలోని అర్వపల్లి, తుంగతుర్తి మండలాల్లో ఎండిన పంటలను పరిశీలిస్తారన్నారు. అనంతరం సూర్యాపేట పట్టణంలోని జనగామ రోడ్‌లోని పంటలను పరిశీలిస్తారన్నారు. సూర్యాపేటలో మీడిఆయాతో మాట్లాడుతారని అన్నారు. అక్కడి నుంచి హాలియా, మిర్యాలగూడ రోడ్ పక్కన ఉన్న సాగర్ ఆయకట్టులో ఎండిన పొలాలను పరిశీలించి.. హైదరాబాద్‌కు బయలుదేరుతారన్నారు. ఆరోగ్యం బాగా లేకున్నా రైతుల కష్టాలు చూడలేక కేసీఆర్ ఆదివారం అన్నదాతల వద్దకు వస్తున్నారన్నారు. రేవంత్‌కి పరిపాలనపై సోయిలేదని.. ఇప్పటివరకు వ్యవసాయంపై సమీక్ష లేదని.. మంత్రి కూడా సమీక్ష చేయలేదరన్నారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో కేసీఆర్ ఉంటే భూమి ఆకాశనీ ఒక్కటి చేసైనా సరే అన్నదాతలకు నీళ్లు అందించేవారన్నారు

కానీ, ఇవాళ దరిద్రమైన ప్రభుత్వం ఉన్నదన్నారు. రాష్ట్రంలో నీళ్లు అందక లక్షల ఎకరాలు ఎండిపోయా యని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు మొర పెట్టుకున్నా ప్రభుత్వంలో కదలిక లేదన్నారు. నీళ్లు ఇచ్చే అవకాశం ఉన్నా ఇవ్వలేదని.. ప్రభుత్వం నిర్లక్ష్యంతో అన్నదాతలు ఆగం అయ్యారన్నారు. ÷ళిసీఆర్‌పై కోపంతో రైతులను బలి పెట్టారు కాంగ్రెస్ వాళ్లు.. సాగర్‌లో డెడ్ స్టోరేజ్ నీళ్లు ఉన్నా అప్పుడు నీళ్లు అందించామన్నారు. అన్నదాతలను కాపాడుకున్నామని.. కానీ, ఇప్పుడు పట్టించుకునే నాథుడే లేడని.. ఎస్సారెస్పీ కింద సూర్యాపేట జిల్లాలో నీళ్లు ఇస్తామన్నారు. పంటలు సాగు చేయండని చెప్పి మరి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. నీళ్లు ఇవ్వక ఎక్కడికక్కడ ఎండిపోయాయని అన్నారు. జిల్లా మంత్రులు అక్రమ వసూళ్లు, దందాలు మొదలుపెట్టారని మండిపడ్డారు. మిల్లర్లను బెదిరింపు చేసి కోట్లు వసూలు చేశారని.. మిల్లర్లు ఏమో అన్నదాతలను పీక్కోని తింటున్నరని విమర్శించారు.
కోమటిరెడ్డి ఓ బడ్డారఖాన్.. ఓ జోకర్.. ఆయన మాటలకు ఎక్కడ విలువ లేదన్నారు. ఎంపీ లింగయ్య యాదవ్ రేవంత్ రెడ్డి సీఎం ఉడడం లేదన్నారు. దౌర్భాగ్యం జిల్లాలో నష్టపోయిన రైతులకు అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం మెడలు వంచుతామన్నారు. కేసీఆర్ జిల్లాలో పర్యటిస్తున్నారని, రైతుల అండగా ఉంటారన్నారు. పరిపాలన చేతకాక రేవంత్ అడ్డగోలుగా ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. ప్రజలు కాంగ్రెస్ నయవంచనను అర్థం చేసుకోవాలని కోరారు. రేపటి ఎన్నికల్లో ప్రజలు నిలదీస్తే సమస్యలు తెలుస్తాయని అన్నారు. రైతులకు ఏం సమాధానం చెబుతారో చూస్తామని అన్నారు.

## వైభవంగా శ్రీ సుయతీంద్ర తీర్థుల మధ్యారాధన







మంత్రాలయం,మార్చి 30,(శ్రీచక్ర) : మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో మధ్యారాధన వేడుకలు వైభవంగా జరిగాయి. శనివారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, పూర్వపు పీఠాధిపతి శ్రీ సుయతీంద్ర తీర్థుల 11వ మహా సమారాధన వేడుకలలో భాగంగా, రెండవ రోజు మధ్యారాధన వేడుకల మహోత్సవం పురస్కరించుకుని శ్రీ సుయతీంద్ర తీర్థుల బృందావనాన్నికి విశేష క్షీరాభి శేకం, ఫల పుష్పాభి శేకం తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ మఠం తీర్థుల చిత్ర పటాన్ని ఉంచి ప్రత్యేక హారతి ఇచ్చారు. అనంతరం అశేష భక్త జనుల మధ్య స్వర్ణ రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా ఊరేగించారు. అంతకుముందు శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్నికి విశేష పూజలు నిర్వహించి, స్వర్ణ కవచాలు, ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ప్రత్యేక హారతి ఇచ్చారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మూల రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేసి దూప దీప నైవేద్యాలు సమర్పించి హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మఠం మేనేజర్లు ఎస్కే శ్రీనివాస్ రావు, వెంకటేష్ జోషి, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ప్రిన్సిపాల్ వాదిరాజాచార్, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవాచార్, కుర్డి జయ తీర్థాచార్ తదితర మఠం పండితులు, అర్చకులు, అధికారులు సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు పాదయాత్ర భక్తుడు మృతి



మంత్రాలయం, మార్చి 30,(శ్రీచక్ర) : ప్రమాదవశాత్తు శ్రీశైలం వెళ్లే పాద యాత్ర భక్తుడు మృతి చెందిన సంఘటన శనివారం మంత్రాలయం మండల పరిధిలోని చిలకలడోణ, బూదూరు గ్రామాల మధ్య చోటు చేసుకుంది.

ఎస్సై గోపీనాథ్ తెలిపిన వివరాల ప్రకారం, కర్నాటక రాష్ట్రం, బెల్గాం కు చెందిన హనుమంత బసప్ప (22) అనే భక్తుడు తమ తోటి భక్తులతో కలసి శ్రీశైలం కు పాదయాత్ర చేస్తూ బయలు దేరారు. అయితే చిలకలడోణ, బూదూరు మధ్యలో ఉన్న ఓ నీటి కుంటలో స్నానం చేసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసుకుని శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని తెలిపారు.

## దశాబ్దాలుగా టీజీ కుటుంబం క్రీడలను ప్రోత్సహిస్తున్నము

**- కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్**



కర్నూలు స్పోర్ట్స్ , మార్చి 30 (శ్రీచక్ర) : కర్నూలు లో రాజకీయాలతో సంబంధం లేకుండా దశాబ్దాలుగా క్రీడలను తాము ప్రోత్సహిస్తున్నామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని మౌర్య ఇన్‌లోని ఆయన కార్యాలయంలో ఆయా క్రీడా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. నగరంలో తన తండ్రి టి.జి వెంకటేష్ రాజకీయాల్లోకి రాకముందు నుండే క్రీడలకు సహకారం అందిస్తూ వచ్చారన్నారు. రాజకీయ రంగ ప్రవేశం చేసిన తర్వాత తమ టిజివి సంస్థలతో పాటు ప్రభుత్వ పరంగా క్రీడారంగం అభివృద్ధి, క్రీడాకారులకు చేయూతనిచ్చేందుకు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఈ ఎన్నికల్లో మంచి చేసే తమకు మద్దతు ఇవ్వాలని టి.జి భరత్ వారిని కోరారు. క్రీడాకారులను కలిసి ఓట్ల కోసం రాజకీయాలు చేసే స్వార్థపరులకు మద్దతు ఇవ్వొద్దన్నారు. ఎలాంటి సహాయం కావాలన్నా ముందుండి అండగా ఉంటున్న తమను ప్రోత్సహిస్తే పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆయా క్రీడా సంఘాల ప్రతినిధులు, పిఈటి లు టీజీ భరత్ కు మద్దతు పలికారు.

## ప్రజల ఆశీస్సులతో కర్నూలు నగరాన్ని అభివృద్ధి చేస్తా

**- కర్నూలు ప్రగతి సమితి**

**ఎమ్మెల్యే స్వతంత్ర్య అభ్యర్థి ఎం. శ్రీహర్ష**





కర్నూలు స్పోర్ట్స్ , మార్చి 30 (శ్రీచక్ర) :
ప్రజల ఆశీస్సులతో కర్నూలు నగరాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని కర్నూలు ప్రగతి సమితి ఎమ్మెల్యే స్వతంత్ర్య అభ్యర్థి ఎం. శ్రీహర్ష అన్నారు. శనివారం నగరంలోని ఎలకూరు గేట్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. 1956 లో కర్నూలుకు రాజధాని హోదా పోయిన నాటి నుండి నేటికి ఇతర నగరాల లాగా అభివృద్ధి చెందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో ప్రజలందరు తనను బలపరిచి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కెపిఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి

**- మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**





ఎమ్మిగనూరు, మార్చి 30(శ్రీచక్ర): ఆర్యవైశ్యులు అటు ఆర్థికంగా, రాజకీయపరంగా ఉన్నత స్థాయికి ఎదగాలని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. శనివారం ఎమ్మిగనూరు పట్ట ణంలోని వాసవి కళ్యాణ మండపంలో కర్నూలు జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు తమ కుల వృత్తి అయినటువంటి వ్యాపార రంగాన్ని ఎట్టి పరిస్థితులను వదులుకోకూడదన్నారు. ప్రస్తుతం వ్యాపారంగ పరిస్థితి బాగా లేనప్పటికీ తాము ఏ రంగాల్లో అయితే రాణించగలము, అన్నది గుర్తించి అందులో పెట్టుబడులు పెట్టగలిగితే భవిష్యత్తులో వృద్ధిలోనికి రావడానికి అవకాశం ఉంటుందని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆర్యవైశ్యుల కోసం కృషి చేసే వారిని ఏ పార్టీలో ఉన్నా వారి అభ్యున్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. వ్యాపార రంగంలో నిలదొక్కుకున్న తర్వాతనే రాజకీయాల గురించి ఆలోచించాలని, లేకపోతే రెండిట్లోనూ విఫలమై నష్టపోయే అవకాశం ఉందని టీజీ వెంకటేష్ వివరించారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి ఎన్నో సంస్థలు కృషి చేస్తున్నాయని, వాటి సేవలను ఇక్కడే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఎవరికి తగినట్టుగా వారు వినియోగించుకోవచ్చు అని టీజీ అన్నారు . ఆర్యవైశ్యుల ఐకమత్యమే వారి ఎదుగుదలకు అభ్యున్నతికి ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. కర్నూలు జిల్లా ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షునిగా దేవకి జనార్ధన్ ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు అందరూ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు జయంతి వెంకటేశ్వర్లు, విట్టా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వ్యాఖ్యలను ఖండించిన వైసీపీ ఎస్సీ సెల్



పెద్దకడబూరు, మార్చి 30 (శ్రీచక్ర) : అనంతపురం జిల్లాలోని సింగనమల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిపై టీడీపీ అధినేత చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలను ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, పెద్దకడబూరు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు శనివారం తీవ్రంగా ఖండించారు. సింగనమల పర్యటనలో భాగంగా టీడీపీ అధినేత సింగనమల ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులుపై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రక్కు డ్రైవర్ అని, వేలిముద్రగాడు అని ఎస్సీ కులస్తులని చులకన చేసి మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. 14 ఏళ్లు సీఎంగా వ్యవహరించిన వ్యక్తి ఇలా దిగుజారుడు మాటలు మాట్లాడడం దారుణమన్నారు. వీరాంజనేయులు కుటుంబం రాజకీయ నేపథ్యాన్ని చంద్రబాబు తెలుసుకోవాలని వీరాంజనేయులు తండ్రి గతంలో సర్పంచ్ గా పనిచేశారని, భార్య ఆంధ్రప్రదేశ్ నాటక రంగ సంస్థ చైర్ పర్సన్ గా కొనసాగుతున్నారని గుర్తు చేశారు. ఉన్నత విద్యావంతుడు, డబ్బు లేకున్నా పర్వాలేదు పార్టీ పట్ల విధేయత ఉన్న వ్యక్తి అని నమ్మి టికెట్ ఇచ్చిన గొప్ప ఆలోచనపరుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, ఇవన్నీ పరిగణలోకి తీసుకోకుండా ఎస్సీలను చులకన భావంతో మాట్లాడితే రాబోయే ఎన్నికల్లో ఎస్సీలు మీకు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లుపోతుల సురేష్, మాజీ ఎంపీపీ రఘురామ్ వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే ముస్లింలకు సంక్షేమం అభివృద్ధి

**గడ్డ వీధిలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న టి.జి భరత్**



కర్నూలు, మార్చి 30(శ్రీచక్ర):ముస్లింలకు అన్ని విధాలా మేలు చేసింది ఒక్క తెలుగుదేశం పార్టీయేనని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. శనివారం కర్నూలు నగరంలోని గడ్డలో వార్డు నాయకులు జవాద్, సిరాజ్ బృందం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముస్లింలకు రోజా ఉపవాస దీక్షలు విరమింపజేసారు. గతంలో చంద్రబాబు నాయుడు ముస్లింల సంక్షేమం, అభివృద్ధి కోసం ఎంతో చేశారని చెప్పారు. ఈ ఐదేళ్లలో ముస్లింలు ఎంతో నష్టపోయారని తెలిపారు. దుల్హన్ పథకం ద్వారా మైనారిటీ యువతుల వివాహానికి చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు రూ. 50వేలు అందించినట్లు గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం వస్తే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక నిబంధనలు పెట్టి అందకుండా చేశారని పేర్కొన్నారు. జిల్లాలో ఉర్దూ యూనివర్శిటీని చంద్రబాబు నాయుడు ఏర్పాటుచేయిస్తే ఈ ప్రభుత్వంలో నిర్మాణానికి అడుగులు పడలేదని మండిపడ్డారు. రంజాన్ తోఫాను సైతం ఈ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ఇప్పటికైనా ముస్లింలు ఈ ఐదేళ్లలో జరిగిన పరిస్థితులను గమనించాలని కోరారు. మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం వస్తేనే ముస్లింల జీవితాలు బాగుపడతాయన్నారు. కర్నూల్లో ముస్లింలకు తాను అండగా ఉంటానని చెప్పారు. ఎలాంటి ఆపదొచ్చినా ముందుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసమూర్తి, సీనియర్ నేతలు మన్సూర్ ఆలీఖాన్, హమీద్, వార్డు ఇంచార్జి ఇబ్రహీం, తదితర ముఖ్య నాయకులు, బూత్ ఇంఛార్జీలు పాల్గొన్నారు.

## వీరన్న కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం



పెద్దకడబూరు, మార్చి 30 (శ్రీచక్ర) : పెద్దకడబూరు మండల పరిధిలోని హులికన్వి గ్రామానికి చెందిన కురువ వీరన్న అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చిన్న మహాదేవ వీరన్న మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుడిది చాలా పేదరికంలో ఉన్న కుటుంబం కావడంతో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ప్రదీప్ రెడ్డి తరుపున గ్రామ సర్పంచ్ చిన్న మహాదేవ రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తిమ్మప్ప, వైసీపీ నేతలు నాగప్ప, డీలర్ తిమ్మప్ప పాల్గొన్నారు.

# అన్నదానం చేయడం తనకు ఎంతో ఇష్టయి- చల్లా రాజగోపాల్ యాదవ్




ప్రొద్దుటూరు, మార్చి 30 (శ్రీచక్ర):ఆకలి తీర్చే భాగ్యం తన పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని రాష్ట్ర బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్, షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు. శనివారం సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో స్థానిక కొర్రపాడు రోడ్డులోని పాత బస్టాండ్ వద్ద దాదాపు 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పరుల కోసం ఆలోచించి అన్నదాన కార్యక్రమం ఎంచుకున్నానని, అన్నదానం నిర్వహించడం ద్వారా తాను ఎక్కువ మందికి సేవ చేసే అవకాశం లభించిందని వివరించారు. తనకు భగవంతుడు మరింత కాలం ఈ కార్యక్రమం కొనసాగించే అవకాశం కల్పించాలని కోరుకున్నారు. ప్రతి శనివారం తన వలన కొద్దిమంది ప్రజలు ఆకలి బాధ తొలగడం తనకు ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం పట్టణ కోశాధికారి రామకృష్ణ రాజు, సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, నల్లం రవిశంకర్, సోములవారిపల్లి చక్రవర్తి, గంగాధర్ యాదవ్, రామయ్య గౌడ్, నేలటూరు దస్తగిరి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# రాచమల్లును ఓడించేందుకు ప్రజలు సహకరించాలి

## - నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 30(శ్రీచక్ర): పొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి అయిన రాజమల్లును ఓడించేందుకు ప్రజలందరూ నాకు సహకరించాలని ప్రొద్దుటూరు అసెంబ్లీ తెదేపా అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. శనివారం తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రసంగించారు. ప్రొద్దుటూరును అన్ని రంగాల్లో ఆరితేరిన ఎమ్మెల్యే రాచమల్లు సుమారు ఒక వెయ్యి కోట్ల రూపాయలు దోచేయడం జరిగిందన్నారు. బియ్యం, మద్యం, మట్కా, క్రికెట్ బెట్టింగ్, భూ ఆక్రమణలు, రిజిస్ట్రేషన్ మోసాలు, డీజిల్ అమ్మకాలు ఇలా ఎన్నో రకాలుగా ప్రజలను మోసం చేసి అక్రమంగా సంపాదించిన ఆ వ్యక్తిని ఇంటికి సాగనంపాల్సిన ఆసన్నం వచ్చిందని ఆయన పిలుపునిచ్చారు. ఒక సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 131 కోట్ల రూపాయలు బొక్కేశాడని ఆయన ఆరోపించారు. అన్నిటికీ ఫిక్స్ డ్ రేట్లు, టెక్నాలజీ దుర్మార్గుడి చేతిలో ఉంటే అందరి బ్రతుకులు ఆగమమేనన్నారు. టిడిపి నేత నందం సుబ్బయ్యను అతి కిరాతకంగా చంపడం జరిగిందన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎమ్మెల్యేకి రొక్కం కట్టంది రిజిస్ట్రేషన్ లు కావని ఆయన ఆరోపించారు. ప్రొద్దుటూరు చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూములు, దేవాలయాల భూములు ఇలా ఎన్నో రకాల భూములను దోచుకోవడం జరిగిందని ఆయన వివరించారు. పట్టణానికి త్రాగు నీటిని అందించే కుందూనది వరద కాలువను పూర్తి చేయలేకపోయారని ఆయన విమర్శించారు. ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలకు పాల్పడిన వ్యక్తి అభివృద్ధి పట్ల ఏ మాత్రం ద్యాస చూపలేదని ఆయన మండిపడ్డారు. కావున రాబోయే ఎన్నికల్లో తనను ఇంటికి సాగనంపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన ప్రజలను కోరారు.

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రజానీకానికి ప్రయోజనకరం

## - కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 30, (శ్రీ చక్ర): సూపర్ సిక్స్ పథకాలతో ప్రజానీకానికి ప్రయోజనకరమని కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ప్రొద్దుటూరు పట్టణానికి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా గళం ఎన్నికల ప్రచార బహిరంగ సభకు విచ్చేసిన సందర్భంగా పాల్గొన్న ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి మాట్లాడుతూ కడప పార్లమెంటు అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించడం ఆనందకరమన్నారు. ఆయన నమ్మకాన్ని నిలుపుకొని కడప పార్లమెంటు పరిధిలో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతాంగ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. టిడిపి హయాంలో లాగా బిందు సేద్యానికి ప్రోత్సాహం లేదని, పంటలకు నీరందించే సూచనలు లేవని, సాగునీటి ప్రాజెక్టులు పూర్తియిన దాఖలాలు లైవన్నారు. టిడిపి ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలతో రాష్ట్ర ప్రజలందరికీ మేలు కలుగుతుందన్నారు. ఉద్యోగ కల్పన కోసం టిడిపి అధికారంలోకి రావాలన్నారు. చంద్రబాబు ను గెలిపిస్తేనే రాష్ట్రాభివృద్ది సాధ్యమన్నారు. మహిళాభివృద్ధికి, యువతకు తోడ్పాటు, రైతాంగానికి చేయూత తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో వున్నాయని వివరించారు.

# రాయలసీమ ను రతనాల సీమ గా మారుస్తా

## కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తా



ప్రొద్దుటూరు, మార్చి 30, (శ్రీచక్ర): రాయలసీమ ను రతనాల సీమ గా మారుస్తానని, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తానని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం స్థానిక శివాలయం సర్కిల్ లో ఆయన ప్రజా గళం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఇటీవల ప్రొద్దుటూరు నుంచి చేపట్టిన మేమంతా సిద్ధం సభలో జగన్ ప్రజలకు పచ్చి అబద్ధాలు చెప్పడం జరిగిందని మండిపడ్డారు. ఐదేళ్ళపాటు ఏమి చేశామని చెప్పకుండా మా చిన్నాన్న చంపించి వెంట పెట్టుకొని తిరుగుతున్నారని పేర్కొనడం సిగ్గు లేదా అని ప్రశ్నించారు. సిబిఐ తో పాటు అన్ని సంస్థలూ ఎంపీ అవినాష్ రెడ్డి నిందితుడు అని చెపుతుంటే ఎవరు మీదనో బురద జల్లే ప్రయత్నం చేస్తావా అని ఆయన విరుచుకుపడ్డారు. రాయలసీమ నుంచి 49 మంది ఎమ్మెల్యేలను ప్రజలు కట్ట బెడితే కనీసం ఊరికి ఒక పని అయినా చేశావని నిలదీశారు. అందరికి నీరు, విద్య, వైద్యం ఆ కనీస అవసరాలైన చేయగలిగావా అని ఆయన ప్రశ్నించారు. శ్రీశైలం ప్రాజెక్టు అంటే తెలుసా కనీసం అది ఎక్కడ ఉంటుందో చూశావా,సీమ ప్రాజెక్టులకు పునాది వేసింది తెలుగు దేశం పార్టీ, అప్పట్లో ఎన్టీఆర్, ప్రస్తుతం నా అయ్యాంలో జరిగాయన్నారు. నా ధ్యేయం పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ఆ గోదావరి నీళ్ళను రాయలసీమకు తరిలించడమేనని ఆయన పేర్కొన్నారు. కనీసం పుట్టిన గడ్డమీద అయినా ఒక పని చేసి ఇక్కడి ప్రజల రుణమైనా తీర్చుకు న్నావని ఆయన ప్రశ్నించా రు. గత ఐదేళ్లకు ముందు నా పాలనలో సీమకు నీరు తీసుకుని వచ్చా, హార్టిక ల్చర్ హబ్ కు పునాది వేశా, చాలా ప్రాంతాల్లో డ్రిప్ ఇరిగేషన్ తేవడం జరిగిందన్నారు. బిందు సేద్యం కింద 90 శాతం సబ్సిడీతో పరికరాలను అందివ్వడం జరుగుతుందన్నారు.మరో సారి అవకాశం ఇస్తే అభివృద్ధి లో రాయలసీమ ను పరుగులు పెట్టిస్తానని ఆయన హామీ ఇచ్చారు. నిరుద్యోగ భృతిగా నెలకు 3000 రూపాయలు చెల్లించడం జరుగుతుందని ఆయన వివరించారు. మెగా డిఎస్సి ఏర్పాటు చేసి అందరికీ ఉద్యోగాలు అందేలా చేస్తామన్నారు. నిరుద్యోగులకు మరో 20 లక్షల ఉద్యోగాలను అందించి అందరికీ ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రొద్దుటూరు పట్టణంలో 350 పడకల ఆసుపత్రిని అప్ గ్రేడ్ చేస్తానన్నారు. ఐటి పార్కును తీసుక వచ్చి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. పెన్నా - కుందూ నదులను అనుసంధానం చేసి రైతులకు రెండు కార్లు పండించు కోవడానికి వీలుకల్పిస్తామని, అలాగే ప్రొద్దుటూరు పట్టణానికి పుష్కలంగా త్రాగు నీరు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. అలాగే కుందూ నదిపై రాజోలి ఆనకట్ట నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గంజాయిని పూర్తిగా నిర్మూలించే చర్యలు తీసుకుంటామన్నారు. జగన్ పథకాల కంటే మేరుగైన సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు . ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ 1500, తల్లికి వందనం రు 15000 , మూడు గ్లాసెస్ ఉచితం ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం అన్నదాతకు రూ 20000 పైసర కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారుప్రజల కష్టాలను రూపు మాపడం జరుగుతుందని ఆయన వివరించారు. రాష్ట్రంలో 160 శాసన సభ స్థానాలు, 25 పార్లమెంటు స్థానాలను గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కడప పార్లమెంటు అభ్యర్థిగా సి. భూపేష్ రెడ్డి, మరో ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థుల గెలిపించాలని ఆయన సూచించారు.

# ఆకుపాటి సమాజసేవను గుర్తించిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ

## ఆకుపాటికి గౌరవ డాక్టరేట్ అందించి అభినందించిన యూనివర్సిటీ సభ్యులు.






పామూరు మార్చి 30 శ్రీ చక్ర.పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి, పట్టణ రెండవ ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ ను ప్రతిష్టాత్మకమైన ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ ఆయనను వరించింది. ఈ సందర్భంగా తమిళనాడులోని హోసూర్ ప్రాంతంలో యూనివర్సిటీ ఏర్పాటుచేసిన సామాజిక సేవ విభాగంలో ఆకుపాటికి గౌరవ డాక్టరేట్ ను, ఒకమెమొంటో, ఒక డాలర్ ప్రధానం చేసి యూనివర్సిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ప్రముఖులు మాట్లాడుతూ సామాజిక సేవలో ఆకుపాటి సేవలను అభినందిస్తున్నామని వారు తెలిపారు. గతంలో పామూరు మండలంలో ఆకుపాటి నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలు వారిని ఆకర్షింప చేశాయి. ముఖ్యంగా అన్నదాన కార్యక్రమాలు, పేదలకు ఆర్థిక సహాయాలు, దేవాలయాల నిర్మాణానికి సహకారం, వికలాంగులకు సహకారం, పాఠశాలకు, సచివాలయాలకు స్థలాలు బహుకరించడం, పలు ఆలయాలకు చర్చిలకు మసీదులకు వాటర్ ఫ్రిజ్లు బహుకరణ, వాటర్ ప్యూరిఫైడ్ మిషన్ లు, రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ప్రజా సమస్యలపై పోరాటం చేయడం, కరోనా సమయంలో 7,000 మందికి మాస్కులు శానిటైజర్లు , సోపులు, 500 మందికి పైగా బియ్యం నిత్యావసర ల పంపిణీ, కరోనా సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆర్థిక సహకారం అందించడం, హెల్త్ క్లినిక్ లకు ఫర్నిచర్లు అందించడం లాంటి ఎన్నో బృహత్తరమైన సహాయ కార్యక్రమాలను సమాజానికి అందించినందువల్ల ఈ గౌరవ డాక్టరేట్ కు అర్హత సాధించినట్లు వారన్నారు. ఈ సందర్భంగా ఆకుపాటి మాట్లాడుతూ సమాజ సేవలో తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని, భవిష్యత్తులో, ఒక ట్రస్ట్ ను ఏర్పాటు చేసి పేద ప్రజలకు, సమాజానికి సేవ చేయాలనే దృక్పథంతో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి మిత్రులు పాల్గొన్నారు. డాక్టరేట్ ప్రధానం చేసిన సమాచారాన్ని తెలుసుకున్న పలువురు ఆకుపాటి బంధువులు మిత్రులు ఆయనకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

# చీరాల అభివృద్ధి చెందాలంటే నన్ను గెలిపించండి ఎం ఎం కొండయ్య



చీరాల మార్చి 30 (శ్రీ చక్ర)చీరాల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య శనివారం పాత్రికేయ మిత్రులతో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలని అన్నారు.ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు.ఓటమి భయంతో వైసిపి నేతలు ప్రతిపక్షాలపై దాడులు హత్యలకు తెగబడుతున్నారు అని ఆరోపించారు.ఆదివారం బాపట్లలో జరుగు అంబేద్కర్ బొమ్మ వద్ద తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు భారీ సభకు వేలాది మంది పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు.

ఈ వైసీపీ ప్రభుత్వంలో ఎక్కడా అభివృద్ధి అనేది లేదన్నారు.రాజధాని లేని రాష్ట్రాన్ని రాజధాని ఉన్నటువంటి రాష్ట్రంగా అనేక రకాలైన పరిశ్రమలు వచ్చి అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ ద్వారా సూపర్ సెక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకెల్లి ప్రజలలో పార్టీపై నాపై నమ్మకం ఏర్పరిచామన్నారు. రాబోయే ఎన్నికలలో ఈ వైసీపీ అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపించి తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, బొగ్గుల పార్థసారథి,శ్రీనివాస్ తేజ,కొండ్రు రత్నబాబు, కౌతారపు జనార్ధన్, కోమ్మనబోయిన రజిని, సిద్ధిబుచ్చేశ్వరరావు, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ పేరుతో మాదిగను ఎవరికి తాకట్టు పెట్టారు..

## రావినూతల కోటి మాదిగ



ఒంగోలు మార్చి 30( శ్రీ చక్ర)30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటం మాదిగలను నిర్వీర్యం చేసే విధంగా తన లక్ష్యాన్ని సాధించుకునే దిశగా ప్రయాణించకుండా తన వ్యక్తిగత స్వార్థం కోసం వ్యక్తిగత ప్రయోజనాల కోసం జాతిని రాజకీయంగా, ఆర్థికంగా, నిర్వీర్యం చేసే విధంగా కొంతమంది నాయకులు ఉద్యమం పేరు మీద నిర్వీర్యం చేసే ప్రక్రియ ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో జరుగుతుందని దీనిని గమనించి మాదిగ జాతిని అప్రమత్తంగా ఉండాలని ప్రకాశం జిల్లా అధ్యక్షుడు రావినూతల. కోటి మాదిగ . ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు. ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగా నాయకత్వంలో ఉన్న ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగలకు హితవుపలికారు.

కోటి మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల త్యాగపూరిత ఉద్యమాలు చేసిన నాయకత్వం ప్రస్తుతం ఉద్యమంలో కనుమరుగయిందని, పేమెంట్ ఉద్యమకారులతో ఉద్యమాలు నడుపుతూ వ్యక్తిగత స్వార్థం, ఆర్థిక అభివృద్ధి, కోసం మాదిగ జాతిని బలి పశు వులగా చేస్తున్న వాస్తవాన్ని మాదిగ జాతి గ్రహించాలని కోరారు. ఒకవేళ వర్గీకరణ సమస్యను పరిష్కరించాలంటే పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాల్సిందే కదా దానికి భిన్నంగా పార్లమెంట్లో జరగాల్సిన అంశాన్ని సుప్రీంకోర్టుకు నెట్టి వేయడం వెనక బిజెపి ప్రభుత్వ వైఖరి ఏమిటి ? బిజెపి వర్గీకరణ విషయంలో ఎందుకు నిర్లక్ష్యాన్ని కనపరుస్తుంది ? గమనించాల్సిన అవసరం మాదిగ సమాజంపై ఉంది. ఎన్నికలకు ముందే బిజెపి టిడిపి పార్టీలు ఎందుకు వర్గీకరణ సమస్యను పరిష్కరించలేకపోయాయి

వర్గీకరణ అంశాన్ని పరిష్కరించి ఎన్నికలకు వస్తే మాదిగల ఓట్లు బిజెపి టిడిపి కి కాకుండా వేరే పార్టీలకు వేస్తారా వీటన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలిస్తే వర్గీకరణ పేరుతో మాదిగ జాతిని. రాజకీయంగా ఆర్థికంగా తన కబంధహస్తాలలో ఉన్నట్లుగా చేస్తున్న నాయకునికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వాస్తవాలు మాట్లాడిన ఉద్యమ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం అంటే నైతిక విలువలు కోల్పోయి మాట్లాడడమేనని తెలిపారు.

ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారి అధిష్టానంపై ఉందని హెచ్చరించారు

# ఎన్నికలపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్




పామూరు మార్చి 30 శ్రీ చక్ర.పామూరు మండలం బొట్లగూడూరు గ్రామం మరియు మోపాడు గ్రామాలలో 2024 సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలో ప్రకాశం జిల్లా ఎస్పీ, కనిగిరి డీఎస్పీల ఆదేశాలతో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రామ్ నాయక్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రామ్ నాయక్,పామూరు సబ్ ఇన్స్పెక్టర్ ఎం సైదు బాబు సాయుధ బలగాలతో కలిసి గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పౌరుడు బంధాలకు, బంధుత్వాలకు స్నేహానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎక్కడ అవాంఛనీయ సంఘటనలకు, విద్వేషములకు గురి కావద్దని ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకోవాలి రానున్న ఎన్నికలలో ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటును వినియోగించుకోవాలి, చట్ట వ్యతిరేక పనులకు దూరంగా ఉండాలని ఎన్నికల సమయంలో నియమావళి అతిక్రమించిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. పామూరు సర్కిల్ పరిధి మరియు మండల కేంద్రము పరిధిలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారికి ముందుగా సమాచారం తెలపాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సాయుధ బలగాలు పోలీస్ సిబ్బంది హెూంగార్డ్స్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# పేద విద్యార్థిని విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు

## బీసీ కమిషన్ మాజీ సభ్యులు అవ్వారు ముసలయ్య



చీరాల మార్చి 30 (శ్రీ చక్ర)బాపట్ల జిల్లా చీరాలలో బీసీ కమిషన్ మాజీ సభ్యులు అవ్వారు ముసలయ్య తన స్వగృ హంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ... మా వెసో ఆర్గనైజెషన్ ఆధ్వర్యంలో 10 %ష్ట్ర%, ఇంటర్ మీడియట్ పరీక్షలు వ్రాస్తున్న,వ్రాసిన అన్నీ వర్గాల పేద,బీద విద్యార్థిని విద్యార్థు లకు పైసా ఖర్చులేకుండా ఉచిత పాలిసెట్,ఎంసెట్,ఈ–సెట్ లలో అనుభవజ్ఞులు అయిన అధ్యాపకులచే శిక్షణా తరగతులు ఏప్రిల్ ఒకటి నుండి నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్యంగా చీరాల పరిసర ప్రాంతాలలో ఉన్న పేద,బీద విద్యార్థిని విద్యార్థులకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఇటువంటి సౌకర్యం ఎక్కడా కూడా లేదన్నారు. మా వద్ద శిక్షణ తీసుకునే వారికి ఉచిత కోచింగ్,భోజన వసతి,వసతి గృహాలు ఏర్పాటు చేశామన్నారు.

విద్యార్థిని,విద్యార్థులకు వేర్వేరుగా హాస్టల్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు.గత పదిహేడు సంవత్సరాలుగా ఈ శిక్షణా కేంద్రం నిర్వహిస్తున్నామని తెలిపారు. దూరప్రాంత విద్యార్థిని విద్యార్థులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా గురుదేవ పాఠశాల 8వ వార్షికోత్సవం




ఒంగోలు : మార్చి30 (శ్రీ చక్ర) స్థానిక పేర్నమిట్టలోని శ్రీ గురుదేవ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం నాడు పాఠశాల 8వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల నవోదయ విభాగ ఉపాధ్యాయుడు లంకా ప్రసన్న కుమార్ సభా నిర్వహణ చేయగా, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఎస్. వి. ఎం ప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరెస్పాండెంట్ ఎస్. వి. ఎస్. ప్రసాద్ హాజరైయి మాట్లాడుతూ 2016 లో పాఠశాల ప్రారంభించినప్పటినుంచి దిన దినాభివృద్ధి చెందుతూ, విలువలతో కూడిన విద్యను చిన్నారులకు అందిస్తున్నామన్నారు. కేవలం చదువే కాకుండా విద్యార్థులు అన్ని రంగాలలో, మానసికంగా, ఒక మంచిది విద్యార్దిగా ఎదిగేందుకు స్పోకెన్ ఇంగ్లీష్, అబకస్, వేదిక్ మాథ్స్, కల్చరల్, ఎక్స్ట్రా కరక్యులర్ అందిస్తున్నామని తెలిపారు. అనేక పోటీ పరీక్షలలో పాల్గొని పథకాలు సాధిస్తున్న ఏకైక సంస్థ తమదే అన్నారు. ప్రకటనాల్లో చెప్పే విధంగా కాకుండా వ్యవస్థాపకులే అధ్యాపకులు అన్నది కాకుండా నిరంతరం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అందుబాటులో ఉంటు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. అనంతరం చిన్నారుల డాన్సలు అహుతులను, విద్యార్థుల తల్లిదండ్రులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల అధ్యపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమానికి,అభివృద్ధికి దోహదపడిన పార్టీ వైసీపీ :తాటిపర్తి



యర్రగొండపాలెం మార్చి 30(శ్రీచక్ర ): యర్రగొండపాలెం మండలం పాలుట్ల గిరిజన గూడెంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న యర్రగొండపాలెం నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ గడప గడపకు తిరుగుతు ఫ్యాన్ గుర్తుకి ఓటు వెయాలని, వైఎస్. జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చెయ్యాలని,ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఒక ఓటు,తనకు ఒక ఓటు వెయాలని ఇంటికి కరపత్రాలను పంచుతూ ఓటర్లను అభ్యర్దిస్తున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ మరియు మండల కన్వినర్ కొప్పర్తి.ఓబుల్ రెడ్డి,ఎంపీపీ దొంత కిరాణ్ గౌడ్, జడ్పీటీసీ సభ్యులు చేదురి విజయభాస్కర్, నియోజకవర్గ నాయకుడు సింగా ప్రసాద్,జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాములు నాయక్, యర్రగొండపాలెం మేజర్ పంచాయతీ సర్పంచ్ అరుణబాయ్, ఆ గ్రామ సర్పంచ్, గంజివారిపల్లి వైసీపీ నాయకులు మరియు మండల పార్టీ నాయకులు, భారీ స్థాయిలో కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ మిరియంపల్లి సర్పంచ్ టీడీపీ లో చేరిక



యర్రగొండపాలెం మార్చి 30(శ్రీచక్ర ): యర్రగొండపాలెంలో వైసీపీ ని ఓడించి టీడీపీ జెండా రెపరెపలాడిస్తామంటున్న తెలుగు తమ్ముళ్లు త్రిపురాంతకం మండలం మిరియం పల్లి గ్రామ సర్పంచ్ రావెళ్ల సుధాకర్ మరియు 30 వైసీపీ కుటుంబాలు యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఎంపీ అభ్యర్థిమాగుంటశ్రీనివా సరెడ్డి,యర్ర గొండపాలెం నియోజకవర్గ టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో టీడీపీలో చేరారు,వారిని మాగుంట శ్రీనివాసరెడ్డి,ఎరిక్షన్ బాబు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు... టీడీపీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మండల కన్వినర్ వలరాజు యాదవ్ మండల ముఖ్య నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# యర్రగొండపాలెం అభివృద్ధి నా బాధ్యత

## :ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్



యర్రగొండపాలెం మార్చి 30(శ్రీచక్ర ):జగనన్నే నాబలం... కార్యకర్తలే నా బలగం... యర్రగొండపాలెం లో జగనన్న మార్పు పాలన చూపిస్తా.. యర్రగొండపాలెం అభివృద్ధి నా బాధ్యత... అభివృద్ధి విషయంలో కులం,మతం, ప్రాంతం చూడను,అర్హత ఒక్కటే ప్రామాణిక మని, టెక్కెట్ ఇచ్చిన జగనన్నకు రుణపడిఉంటా యర్రగొండపాలెం వైఎస్ఆర్సిపి అభ్యర్థి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ తన ప్రచారంతో ప్రత్యర్థుల గుండెల్లో రైల్లు పరిగె ట్టిస్తూ ముందుకు దూసుకుపోతున్నారు.అన్నీ తానై.. అంతటా తానై.. అడుగడుగునా ప్రజల నీరా జనాలు అందుకుంటూ ప్రచారంలో తాటిపర్తి చంద్రశేఖర్ తనదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. ఆయనకు తోడుగా ఆయన నాయకులు కూడా యువతకు భరోసాగా నిలుస్తూ.. ప్రజల్లో ఉత్సాహం నింపుతూ... కార్యకర్తల్లో ఐక్యత నింపి ప్రచారంలో ప్రత్యర్థులకంటే ముందుగా ఉన్నారు. ఇప్పటికే యర్రగొండపాలెం , పెద్దారవీడు, దోర్నాల, త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల్లో ప్రచారాన్ని ప్రారంభించి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. ప్రచారంలో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారు. చంద్రశేఖర్ అన్నని ఆశీర్వదిద్దాం.. ఓటేద్దాం..జగనన్ని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందాం అని యర్రగొండపాలెం నియోజకవర్గం ప్రజలు అంటున్నారు.

# ఘనంగా జరిగిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

ఒంగోలు: మార్చి 30 (శ్రీ చక్ర)ఒంగోలులోని రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. జువెట్ మెమోరియల్ బాప్టిస్ట్ చర్చ్ (చర్చి సెంటర్) దగ్గర నుండి అద్దంకి బస్టాండ్ మీదుగా బండ్ల మిట్ట,గాంధీ రోడ్డు మీదగా చర్చి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ఆరాధన టీవీ కోఆర్డినేటర్ తేళ్ళ ఇమ్మానుయేల్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాస్టర్ డి. జాన్ ఆగస్టిన్ పాల్గొని ప్రార్థనతో ర్యాలీ ప్రారంభించారు.ఈ సందర్భంగా యేసుక్రీస్తు కల్వరి సిలువలో మరణించి, సమాధి చేయబడి మూడవ దినమందు మృత్యుంజయుడైన సందర్భంగా ప్రతి సంవత్సరం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ డి.ఆషేర్ పాల్, పాస్టర్ ఎస్. ఐజాక్ బాబు, పాస్టర్ జి.భగవాన్ దాస్,ఆర్.జోసెఫ్, కే.క్రిస్టఫర్, వై స్వరూప్ కుమార్,పి.జేరూషా డీ.ఆశీర్వాదం,ఐ. ఫ్రాంక్లిన్,టీ. తిమోతి, ఎం.ప్రేమ్ కుమార్, కూచిపూడి శరత్ కుమార్, పాలపర్తి విజెష్ రాజ్ , పాస్టర్ కే.డానియల్ రాజేంద్ర, జె.యం.బి సి చర్చి కమిటీ సభ్యులు వందలాది క్రైస్తవ భక్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఉప ప్రధాని బాబు జగజ్జివన్ రావు కి భారతరత్న ఇవ్వాలని.. కట్టేపోగు

ఏప్రిల్ 5 నా బాబు జగజీవన్ రావ్ జయంతి సందర్భంగా దళిత జాతి మహనీయుల దినోత్సవాలు జరిపేందుకు అవకాశం కల్పించాలని కోరారు ఒంగోలులో దళిత నాయకులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఉదయభాస్కర్ జిల్లా కార్యదర్శి ఈపూరు ఆదాం శ్యామల తమన్ కుమార్ తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు ముదిగోండ ప్రకాష్ చిలక విక్టరీ ఇమ్మానియేల్ పెదపూడి కిషోర్ వైఎస్ఆర్సిపి కార్యకర్త దయత చిన్న పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో కట్టె పోగు ఉదయభాస్కర్ మాట్లాడుతూ,దళిత జాతిలో పుట్టి నా మహనీయుడు బాబు జగజీవన్ రావ్ దేశానికి చేసిన సేవకు సరైన గుర్తింపు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా దళిత నాయకుడు స్వాతంత్ర పోరాట సమరయోధుడు ఉప ప్రధానిబాబు జగన్ జీవన్ రావ్ సేవలకు గుర్తుగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఏప్రిల్ మాసం దళితల ఆత్మగౌరవ దినోత్సవాలుగా ప్రకటించాలని కోరారు .ముగ్గురు దళిత మహా నేతలు బాబు జగజీవన్ రావ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జ్యోతిరావు




పూలే మహనీయుల దినోత్సవాలు జరుపుకునేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

## చినవెంకన్న హుండీ ఆదాయం.



ద్వారకాతిరుమల. మార్చి30(శ్రీచక్ర)
చినవెంకన్న ఆలయ హుండీల నగదు లెక్కింపు స్థానిక ప్రమోద కల్యాణ మండపంలో శనివారం కట్టుదిట్టమైన భద్రతల నడుమ నిర్వహించారు. ఈ లెక్కింపులో స్వామి వారికి విశేష ఆదాయం సమకూరింది. గడచిన 17 రోజులకు గాను నగదు రూపేణా స్వామివారికి రూ. 1,52,94,247 ల ఆదాయం లభించినట్టు ఆలయ ఈఓ వేంద్ర త్రినాధరావు తెలిపారు. అలాగే కానుకల రూపేణా భక్తులు సమర్పించిన 320 గ్రాముల బంగారం, 3, కేజీల 392 గ్రాముల వెండితో పాటు, అధికంగా విదేశీ కరెన్సీ లభించిందన్నారు. అదేవిధంగా లెక్కింపులోకి రాని రద్దైన పాత రూ.2000, రూ.1,000, రూ.500 ల నోట్లు ద్వారా రూ.34,500 లు లభించినట్టు చెప్పారు. ఈ లెక్కింపులో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ. లక్ష విరాళం



ద్వారకాతిరుమల. మార్చి30(శ్రీచక్ర)
శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు ఒక భక్తుడు శనివారం రూ. 1,00,116 లను విరాళంగా అందజేశారు. విజయవాడకు . పోరంకి కి. చెందిన కార్లపూడి బాలాజీ రావు కుటుంబ సమేతంగా వచ్చి ముందుగా స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాల యంలో జమచేశారు. ఈ సందర్భంగా దాతకు ఆలయ ఏ ఈ ఓ . మెట్టపల్లి దుర్గారావు . విరాళం బాండ్ పత్రాన్ని అందించారు

## ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని మద్దతు కోరిన ఆనం





ఆత్మకూరు. మార్చి 30 (శ్రీ చక్ర.). బార్ అసోసియేషన్( లాయర్లు), క్లాత్ అసోసియేషన్స్, గోల్డ్ అండ్ సిల్వర్ అసోసియేషన్, ప్రొవిజన్స్ అసోసియేషన్స్, ఆయిల్ %డ% డిస్ట్రిబ్యూషన్ అసోసియేషన్వాసవి క్లబ్ అసోసి యేషన్స్ కీ సంబందించిన అధ్యక్షులను, మెంబెర్లను, వ్యాపారస్తులను, డిస్ట్రిబ్యూటర్లనును, నాయకు లను మర్యాదగా పూర్వకంగా కలిసి, మద్దతు కోరిన మాజీ మంత్రి వర్యులు, ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వ పాలల్లో విసిగి చెందిన ప్రజలకు కొత్త ప్రభుత్వం పై ఆసక్తి చూపిస్తున్నారని అది తెలియజేసం కూటమితో కలిగిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నా రని అన్నారు. ఎన్నికలకు సంబంధించి అందరూ సహకారం అందించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా ఆయన ఘనంగా సన్మానించడం జరిగింది.

# సుపరిపాలనకు ప్రతిపక్ష పార్టీ

- నాయకులే అభిమానులు : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి.
- విజయసాయిరెడ్డిని ఎంపీగా ప్రకటన అనంతరం చేరికలు ఎక్కువయ్యాయి.
- జగనన్న సారథ్యంలో 175కు 175 స్థానాల్లో విజయం మాదే
- పార్టీలో చేరిన వారికి సముచితస్థానం.



ఆత్మకూరు. మార్చి 30.( శ్రీ చక్ర).రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగనన్న అందించిన సంక్షేమ సుపరిపాలనకు ప్రతిపక్ష పార్టీ నాయకులే అభిమానులుగా మారి ఆయన వెంట నడిచేందుకు సిద్ధమవుతున్నారని, ప్రజల అభిమానం చొరగొన్న జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో వైఎస్సార్సీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెంట్ సమన్వయకర్త వీ విజయసాయిరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.
ఈ సందర్భంగా నెల్లూరు పార్లమంట్ సమన్వయకర్త విజయసాయిరెడ్డి, నెల్లూరురూరల్ వైఎస్సార్సీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిలు వారిని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ ఆకర్షితులై తెలుగుదేశం పార్టీతో పాటు ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి సాదరంగా ఆహ్వానిస్తున్నామని, జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయ్యేలా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని, పార్టీలోకి వారికి సముచిత స్థానం కల్పిస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పాలనతో ప్రజలంతా ఆనందంగా ఉన్నారని, సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంతో ప్రజల్లోకి వెళ్లి ధైర్యంగా ఓటు అడుగుతున్నామని పేర్కొన్నారు.

నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగావీ విజయసాయిరెడ్డిని పార్టీ అధిష్టానం ప్రకటించినప్పటి నుండి పార్టీలో ఇతర పార్టీల నుంచి వచ్చే నాయకుల చేరికలు రోజురోజుకు అధికమయ్యాయని పేర్కొన్నారు.రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు, మాజీ సోమశిల ప్రాజెక్ట్ కమిటి చైర్మన్ రాపూరు సుందరరామిరెడ్డి, అనంతసాగరం మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు సద్దా రవీంద్రారెడ్డి, నుడా మాజీ చైర్మన్ షేక్ ఖాజావళి, ఏఎస్ పేట నుండి జునైద్ పాషాతో పాటు ఆత్మకూరు నియోజకవర్గం టూ వీలర్స్ అసోసియేషన్ కు సంబంధించి డాక్టర్ ప్రణీత్ ఆధ్వర్యంలో 150 మంది పెద్దల సమక్షంలో పార్టీలో చేరడం జరిగిందని వివరించారు. జగనన్న సంక్షేమపాలనలో ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందిందని, ప్రతి గ్రామంలో అభివృద్ధి వైపు పయనిస్తోందని, ఇది కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ తమ వెంట నడుస్తారని,
40 సంవత్సరాల పార్టీలో ఉండి వారి చూడని సంక్షేమాన్ని ఐదేళ్ల జగనన్న పాలనలో చూసి పార్టీ పట్ల ఆకర్షితులై చేరుతున్నారని పేర్కొన్నారు.నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటి చేస్తున్న రాజ్యసభ సభ్యులు వీ విజయసాయిరెడ్డిని సారధ్యంలో నెల్లూరు మరింత అభివృద్ధి పథంలో త్వకుండా నడుస్తుందని పేర్కొన్నారు.
అర్థరాత్రి తాయిలాలకు ఆశపడి పార్టీలు మారుతున్న వారికి, పార్టీ చేస్తున్న సంక్షేమాన్ని చూసి పార్టీలో చేరుతున్న వారికి చాలా తేడా ఉందని, ప్రజలంతా ఇది గమనించి సంక్షేమాన్ని చేస్తున్న వారిని ఆదరించాలని కోరారు.

# ప్రజాబలం ముందు పొత్తుల బలం చిత్తవ్వాల్సిందే...!

## - మంచి నాయకుడు ను ఎన్నుకోండి... అభివృద్ధి మార్గంలో నడవండి..,
## - గూడూరు డివిజన్ యూత్ ప్రెసిడెంట్ చిల్లకూరు.సాయి ప్రసాద్ రెడ్డి

కోట మార్చి 30 (శ్రీ చక్ర): రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని ఓడించడానికి పలు పార్టీలు వేసే ప్రణాళికలు ఏ మాత్రం ఉపయోగపడవని చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజాబలం ముందు పొత్తుల బలం చిత్తవ్వాల్సిందే అంటూ టీడీపీ,బీజేపీ జనసేన,పార్టీలును ఎద్దేవా చేశారు.2024 ఎన్నికల మహా యుద్ధంలో మేమంతా సిద్ధంగా ఉన్నామని,ఈ యుద్ధంలో మన బలం ప్రజలే అని గుర్తు చేస్తున్నారు.ప్రతిఒక్కరూ మానవతా దృక్పధంతో ఆలోచన చేసి రాష్ట్ర అభివృద్ధి,ప్రజలు బాగోగులు సంవృద్ధిగా ఉంచే నాయకుడును ఎంపిక చేసుకోవాలన్నారు.పొత్తులతో ఉండే



పార్టీలని గెలిపించి రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసేదానికంటే ప్రజల శ్రేయస్సే శిరోధార్యం అనే వైసీపీ పార్టీని విజయవంతం చేయడానికి కృషి చేస్తే భవిష్యత్తులో ఉత్తమ ఫలితాలు పొందవచ్చును అని తెలియజేశారు.
గతంలో కూడా దివంగతనేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ పాలన సక్రమంగా ఉండడంతో రాష్ట్రానికి రెండవ సారి ప్రజలందరూ కలిసి ముఖ్యమంత్రి ని చేశారని అన్నారు.అదేవిధంగా ప్రస్తుతం వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ని కూడా రెండవ సారి ముఖ్యమంత్రి ని చేసుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.
మంచి నాయకుడు ను ఎన్నుకోండి... అభివృద్ధి మార్గంలో నడవండి అని తెలిపారు.

# గూడూరు పట్టణం 4వ వార్డు వైసీపీ నుండి 20 కుటుంబాలు టీడీపి లో చేరిక

గూడూరు, మార్చి 30( శ్రీ చక్ర):
గూడూరు పట్టణం 4 వార్డు దుర్జెటి నగర్ ప్రాంతం నుండి పచ్చవ నరసింహ నాయుడు,తక్కిళ్ల పాటి చంద్రమౌళి,మైనంపాటి మోహన్,పచ్చవ శ్రీధర్, చంటి ఆధ్వర్యంలో శ్రీధర్ రెడ్డి, సురేష్ రెడ్డి,సంతోష్ రెడ్డి తదితరులను 20 కుటుంబాల వారిని కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన-పాశిం సునీల్ కుమార్ ,మాజీ శాసన సభ్యులు %డ% నియోజకవర్గ అభ్యర్థిఎస్ డి ఎస్దానీ, కాలేషా, నజీర్ బాషా, కొత్తపి ప్రభాకర్, కడియాల వెంకటేశ్వర్లు,గుత్త రమేష్,నాగరాజు తదితరులను కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు ఒక్క ఛాన్స్ తో ప్రభుత్వం చేసిన మోసపు మాటలు ప్రజలు ఇక నమ్మరు ఇక్కడ లోకల్ నాయకత్వం కోసం వైసీపీ నుండి ఈ రోజు వీరంతా మాతో కలసి పనిచేయడానికి ముందుకొచ్చారు.వారి నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా,మన గూడూరు అభివృద్ధి కోసం మీ అందరిని కలుపుకుని



పనిచేస్తానని అన్నారు రాష్ట్రమంతా ప్రజలు ఈ ప్రభుత్వ పాలన కు స్వస్తి చెప్పి తెలుగుదేశం - బిజెపి -జనసేన ఉమ్మడి ప్రభుత్వానికి స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,వాటంబేటీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి..

- లేదంటే చర్యలు...

౹-కోట సబ్ ఇన్స్పెక్టర్ పి. నాగబాబు



కోట మార్చి 30 (శ్రీ చక్ర): ఎన్నికల నేపథ్యంలో తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కోట పట్టణంలో ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాలను కోట ఎస్.ఐ.నాగబాబు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని శ్రీ లక్ష్మమ్మ గిరిజన కాలనీ ఆర్ అండ్ బి రోడ్డు వద్ద ఆకస్మికంగా ద్విచక్ర వాహనాలును, ఆటో,కారు,వివిధ వాహనాలును క్షుణ్ణంగా పరిశీంచారు.వాహనాలుకు కావాల్సిన డ్రైవింగ్,లైసెన్స్, హెల్మెట్,తదితర లాంటి ధ్రువీకరణ పత్రాలు సక్రమంగా ఉన్నాయా లేదా అని ఆరా తీశారు.అదేవిధంగా వాహనాలుకు నెంబర్ ప్లేట్ ఉందా లేదా అని తనిఖీ చేసి లేదంటే

అప్పటికప్పుడే నెంబర్ ప్లేట్ వేసుకునే విధంగా వాహనదారులకు అవగాహన కల్పించారు.ఎన్నికల నేపథ్యంలో అక్రమా కు తావులేకుండా ఎన్నికల నిబంధనలుకు అను కూలంగా విధులు నిర్వహిస్తున్నామని ఎస్.ఐ. నాగబాబు తెలియజేశారు.

## నారాయణ ఇంజినీరింగ్ కళాశాల లో సిఎస్ ఇ విభాగం లో మహిళా వేదిక



గూడూరు రూరల్ మార్చి 30 (శ్రీ చక్ర): అతిథి ప్రసంగం పురస్కరించుకొని స్టూడెంట్స్ కి మహిళా ఆర్థిక సాధికారత పై శిక్షణ తరగతులు నిర్వహించారు అని కళాశాల ప్రిన్సిపాల్ డా౹౹ వి.రవిప్రసాద్ తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని సి ఎస్ ఇ విభాగం మరియు సి ఎస్ ఇ విభాగం లోని ఉమెన్స్ ఫోరమ్ వారు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా డా౹౹ వి.సుగుణ బి ఎస్ ఎ యం %డ% ఎమర్జెన్సీ మెడిసన్ విచ్చేసారు అని ఎస్ సునంద అసిస్టెంట్ ప్రొఫెసర్ ,సి ఎస్ ఇ విభాగం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠ్యాంశాలతో పాటు, మహిళా ఆర్థిక సాధికారత పై శిక్షణ ఇచ్చారు.సి ఎస్ ఇ విభాగాధిపతి డా౹౹ పి వెంకటేశ్వర్ రావ్ ఈ కార్యక్రమం గురించి మహిళలు సొసైటీ లో ఎలానడుచుకోవాలో వివరించారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ కొని వ్యక్తి మృతి..




చింతూరు,మార్చి30(శ్రీచక్ర):చింతూరు మండలం లక్కవరం జంక్షన్ గొడ్లగూడెం గ్రామాల మధ్య శనివారం రాత్రి గుర్తుతెలియని వాహనం ఢీ కొని ఓ వ్యక్తి మృతి చెందాడు.తెలిసిన వివరాల ప్రకారం చింతూరుకు చెందిన ఓ వ్యక్తి ఐస్ క్రీమ్ అమ్ముతూ జీవనం సాగిస్తున్నాడు.శనివారం రాత్రి ఐస్ క్రీం అమ్ముకుంటూ తన వాహనంలో చింతూరు కి తిరిగి వస్తున్నాడు.ఈ సమయంలో అతని వాహనంలో పెట్రోల్ అయిపోవడంతో రహదారిపై నిలిచి ఉన్నాడు.ఆ సమయంలో ఆ మార్గంలో ఓ గుర్తు తెలియని వాహనం ఐస్ క్రీమ్ అమ్మే వ్యక్తిని ఢీ కొట్టి వెళ్లిపోయినట్లు తెలుస్తుంది.వ్యక్తిని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.ప్రమాద విషయం తెలుసుకున్న మోతుగూడెం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పలు పాఠశాలల్లో తనిఖీలు

## -రికార్డులు సక్రమంగా ఉండడంతో అభినందనలు

కోట మార్చి 30 (శ్రీ చక్ర): కోట మండలంలోని ఉత్తమ నెల్లూరు పంచాయతీ పరిధిలో ఉన్న ఎంపీ చెరువు పాఠశాలను కోట ఎంఈఓ ధారా.మస్తానయ్య ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా శనివారం ఆయా పాఠశాలను తనిఖీ చేసి రిజిస్టర్లు,రికార్డులును పరిశీలించడమే కాకుండా పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనాన్ని,
నాడు నేడు కింద జరిగే పాఠశాల పని యొక్క తీరును క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అదేవిధంగా రికార్డులు, రిజిస్టర్లు సక్రమంగా ఉండడంతో ప్రధానోపాధ్యా యురాలు సుజాత ను మండల విద్యాశాఖ అధికారి మస్తానయ్య అభినందించడం జరిగింది. అదేవిధంగా దైవాల దిబ్బ ఎంపీపీఎస్ పాఠశాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించడం

జరిగింది. అనంతరం విద్యార్థుల యొక్క శక్తిసామర్థ్యాలను తెలుసుకోవడానికి పలు ప్రశ్నలను వేసి జవాబులను రాబట్టడం జరిగింది. విద్యార్థులం దరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పలుసూ చనలు,సలహాలను అందజేశారు.









# చింతూరులోని కిరాణా దుకాణంలో 1,50,000 రూపాయలు చోరీ...

## విచారణ చేపట్టిన పోలీస్ అధికారులు

చింతూరు,మార్చి30(శ్రీచక్ర): మండల కేంద్రం చింతూరులోని సినిమా హాల్ రోడ్ లో గల బైసిల్ కిరాణా దుకాణంలో శనివారం తెల్లవారుజామున 1,50,000 రూపాయలు చోరీకి గురికాపడ్డాయి.చింతూరు సీఐ గజేంద్ర కుమార్,ఎస్సై శ్రీనివాస్ రావు లు ఈ చోరీ పై విచారణ చేపడుతున్నారు.తెలిసిన వివరాల ప్రకారం కిరాణా దుకాణ యజమాని బైసిల్ శుక్రవారం రాత్రి సరుకు అమ్మిన మొత్తాన్ని 1,50,000 రూపాయలను క్యాష్ కౌంటర్లో వదిలిపెట్టి ఇంటికి వెళ్లడం జరిగింది.శనివారం ఉదయం ఏడు గంటలకి దుకాణం తెరవడానికి బైసిల్ రాగా దుకాణం షెట్టర్ తాళాలు పగలగొట్టి కానవచ్చాయి.దీంతో ఆందోళనకు గురైన బైసిల్ వెంటనే షెట్టర్ ను పైకి లేపి క్యాష్ కౌంటర్ వద్దకు వెళ్లి తనిఖీ చేయగా 1,50,000 చోరీకి గురికాబడ్డాయని గుర్తించాడు.ఈ విషయాన్ని చింతూరు ఎస్సై శ్రీనివాసరావు, సిఐ గజేంద్ర కుమార్ లకు బాధితుడు తెలుపగా వెంటనే స్పందించిన పోలీసు అధికారులు కిరాణా దుకాణం వద్దకు వచ్చి చోరీ




గురికాబడిన తీరును పరిశీలించడం జరిగింది.చోరీ పై పోలీసు అధికారులు విచారణ వేగవంతం చేశారు.త్వరలోనే చోరీ కేసును చేదించడం జరుగుతుందని సిఐ గజేంద్ర కుమార్,ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. చింతూరులో ఒక్కసారిగా దుకాణంలో చోరీ జరగడంతో వ్యాపారస్తులు భయందోళనకు గురవుతున్నారు.

# చిల్లంగిలో కాళ్ళ వెంకటేష్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ కుమార్తె తోట సునీత ఇంటింటా ప్రచారం

కిర్లంపూడి,మార్చి 30 ( శ్రీ చక్ర ) :
కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో జగ్గంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ గెలుపు కోసం ఆయన కుమార్తె తోట సునీత చిల్లంగి గ్రామంలో ప్రజాభిమాని కాళ్ళ దొంగబాబు కుమారుడు కాళ్ళ వెంకటేష్ ఆధ్వర్యంలో కర పత్రాలు పంచుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు వివిధ సమస్యలను తనకు వివరించారని రాబోయే రోజుల్లో నెహ్రూ ఎమ్మెల్యే అయిన తర్వాత ఆ సమస్యలను పరిష్కరించడంతోపాటు గ్రామంలో రోడ్లు,డ్రైనేజీ మరియు విద్యా,వైద్యం,ఉపాధి కల్పించే దిశగా పనిచేస్తామని ఆమె తెలిపారు.పక్కా ప్రణాళికతో నియోజకవర్గాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలో కంకణ భద్దుడై తన తండ్రి దృఢ నిశ్చయంతో ఉన్నారని నెహ్రూను గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధికి దోహదపడాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి,తోట గాంధీ,తోట సర్వారాయుడు,మండల పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు,మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కుర్ల చినబాబు,గుడాల రాంబాబు,వీరంరెడ్డి



కాశిబాబు,మాదిరెడ్డి సూరిబాబు,మద్దాల మణికంఠ స్వామి,బుద్ధ జగదీశ్,యడ్ల కృష్ణ,ఇంటి చెల్లారావు,యడ్ల కృష్ణ,కంటా శ్రీను, సూరిశెట్టి వెంకటశివ,సూరిశెట్టి దుర్గారావు,సాదే కుమారి,గుడిసె నూకరత్నం,కట్టు నాని,బర్రె బుల్లెప్పి,అధిక సంఖ్యలో టీడీపీ,జనసేన,బీజేపీ కార్యకర్తలుపాల్గొన్నారు.

# నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య



ప్రత్తిపాడు, మార్చ్ 30 ( శ్రీ చక్ర ) : హైదరాబాద్ లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో ప్రత్తిపాడు తెలుగుదేశం,

జనసేన,బీజేపీ పార్టీల ఉమ్మడి అభ్యర్థి వరుపుల సత్యప్రభ రాజా ఆధ్వర్యంలో ఏలేశ్వరం నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య తెలుగుదేశం పార్టీలో చేరారు. నారా లోకేష్ పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ప్రత్తిపాడులో వరుపుల సత్యప్రభ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన సూచించారు.రాబోయే రోజుల్లో మీకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు

## ప్రతి పౌరుడు ఓటు హక్కును వినియోగించుకోండి

-స్వీప్ కార్యక్రమం ద్వారా పట్టణంలో భారీ ర్యాలీ
-ర్యాలీ లో పాల్గొన్నా ఆర్డీఓ, డిఎస్పీ,వివిధ శాఖాధికారులు, సిబ్బంది






గూడూరు,మార్చి 30( శ్రీ చక్ర ): భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అసెంబ్లీ, లోక్ సభ సాధారణ ఎన్నికలలో భాగంగా గూడూరు పట్టణంలోని డివిజన్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు ఆర్డిఓ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఓటర్లకు అవగాహన కల్పించే విధంగా స్వీప్(సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోల్ పార్టిసిపేషన్) అనే కార్యక్రమం ద్వారా స్థానిక ఆర్డీవో కార్యాలయం నుండి భారీ ర్యాలీని చేపట్టారు. గడియారం స్తంభం కూడలి వద్ద మానవహారం నిర్వహించారు. టవర్ క్లాక్ కూడలి వద్ద ఆర్డీవో కిరణ్ కుమార్ డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. పాఠశాల విద్యార్థునలు ఓటర్లకు అవగాహన కల్పించే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ఎంతో విలువైనదని అలాంటి ఓటును అమ్ముకోరాదని ఓటును స్వచ్ఛందంగా మీ ఇష్టానుసారం ఉపయోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి మరియు డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు సిబ్బంది వందల సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

## గూడూరు రెండవ పట్టణం లో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం




గూడూరు, మార్చి 30( శ్రీ చక్ర):గూడూరు టౌన్ అండ్ రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గూడూరు రెండవ పట్టణంలోని కోర్టు సెంటర్ నుండి గాంధీనగర్ వరకు ఈస్టర్ పండుగ సందర్భంగా నేడు రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న దైవ సేవకులు మాట్లాడుతూ క్రీస్తు యొక్క మరణము మరియు పునరుత్థానము గురించి తెలియజేస్తూ, ప్రభువైన ఏసు క్రీస్తు మానవునిగా ఈ లోకానికి వచ్చి మానవుల పాప పరిహారార్థమై తన రక్తాన్ని చిందించి కలువరి సిలువలో గుడ్ ఫ్రైడే నాడు బలి ఆగమైనాడని మరల మూడవ దినమైన ఈస్టర్ నాడు పునరుత్థానమై పరలోకాన్ని చేరాడని మన పాపముల నిమిత్తమై మరణించి తిరిగి లేచిన ఏసుక్రీస్తు మార్గాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకొని అనుసరించాలని సువార్తను ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు రూరల్ పరిధిలోని పలు చర్చిల పాస్టర్లు ఆయా చర్చిల సభ్యులు పాల్గొని క్రైస్తవ గీతాలు ఆలపిస్తూ క్రీస్తు సువార్తను ప్రకటించడం జరిగిది ఈ కార్యక్రమంలో గూడూరు థీమ్ బైబుల్ కాలేజ్ ఫౌండర్ పాస్టర్ బక్క రత్న శేఖర్ గూడూరు టౌన్ అండ్ రూరల్ పాస్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వేల్పుల ప్రభుదాస్, సెక్రటరీ డేవిడ్, వైస్ ప్రెసిడెంట్ ఇస్సాకు, ట్రెజరర్ యోహాను, దైవ సేవకులు డేనియల్ రాజ్, జయరాజ్, ఎం రమేష్, విజయకుమార్, కొర్నేలు, కె రమేష్ పాల్ రాజ్, ఏసుదాసు, వివిధ చర్చిల సభ్యులు మరియు క్రైస్తవ సోదరీ, సోదరులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు

## వాలంటీర్లపై 'పచ్చ' కుట్ర.. చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ నేతల ఫైర్

విజయవాడ: పెన్షన్ పంపిణీపై నిమ్మగడ్డ అండ్ కో ఫిర్యాదుపై ఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు మండిపడ్డారు.సీఎం జగన్ చెప్పినట్లు పేదలకు, పెత్తందార్లుకు మధ్య జరుగుతున్న యుద్ధం అన్నారు. పేదలకు అందించే పెన్షన్లు నిలుపుదల చేయించడం దురదృష్టకరమన్నారు. పెన్షన్ల పంపిణీ అంశంపై ఈసీ పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు.

ఆదివారం మార్చి 31 2024
Sunday 31 March 2024
email : sreechakratelugu@gmail.comcom

శ్రీచక్ర



# సిందీప్ కిషన్ కొత్త మూవీ వైబ్

'ఊరుపేరు భైరవకోన' సినిమాతో ఈ ఏడాది హిట్ కొట్టాడు టాలీవుడ్ హీరో సందీప్ కిషన్. వి.ఐ.ఆనంద్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఫిబ్రవరి 16న విడుదలై రూ.40 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశాడు సందీప్. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ', మిషన్ ఇంపాసిబుల్' లాంటి సూపర్ హిట్ సినిమాలు తీసిన స్వరుప్ ఆర్ఎస్‌జే దర్శకత్వంలో సినిమా చేయబోతున్నాడు. ఈ సినిమాకు వైబ్ అని టైటిల్ పెట్టాగా.. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను మేకర్స్ విడుదల చేశారు. వైబ్ ఫస్ట్ లుక్ గమనిస్తే.. ఫ్రెండ్షిప్ బ్యాక్‌గ్రౌండ్‌లో ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. మనం చాలా మందిని కలుస్తాము, కొంతమందిని ,మర్చిపోతాం, కొంతమందిని గుర్తుంచుకుంటాం, కొంతమంది కోసం మాత్రమే పోరాడతాం. కొంతమంది స్నేహితులు మాత్రం నీ కోసం ÷ట్ చేయడానికి రెడీగా ఉంటారు అంటూ ఈ పోస్టర్ కింద మేకర్స్ రాసుకోచ్చారు. ఇక ఈ సినిమాను మళ్ళీరావా, ఏజెంట్ సాయి శ్రీనివాస్ ఆత్రేయ, మసూద.. లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాల నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నాడు.




# నితిన్, వెంకీ కుడుముల కాంబో బర్త్‌డే సందర్భంగా పోస్టర్ విడుదల

టాలీవుడ్ హీరో నితిన్, వెంకీ కుడుముల కాంబోలో వస్తున్న తాజా చిత్రం రాబిన్‌హుడ్. భీష్మ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే. అయితే నితిన్ పుట్టినరోజు కావడంతో మూవీ నుంచి స్పెషల్ బర్త్‌డే విషెస్ తెలిపారు మేకర్స్. ఈ సినిమా నుంచి నితిన్‌కు బర్త్‌డే విషెస్ తెలుపుతూ కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు.

ఇక ఈ పోస్టర్‌లో నితిన్ కమాండర్ గెటప్‌లో మాస్ లుక్‌లో అలరిస్తున్నాడు. అయితే నితిన్ ఈ సినిమాలో దొంగగా కనిపించబోతున్నాడు. నటకిరిటీ రాజేంద్రప్రసాద్, వెన్నెల కిశోర్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు

. ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# వేద విద్యాభవన్ కు ఉడిపి పలిమారు పిఠాధిపతి తో భూమి పూజ

కర్నూలు, మార్చి 30(శ్రీచక్ర):కర్నూలు నగరం వెంకట రమణ కాలనీ లో ఉడిపి పలిమారు పిఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విద్యాదీశ తీర్థ స్వామి వారిచే వేద విద్యా భవన్ కు భూమి పూజ కార్యక్రమం శనివారం జరిగింది. మేడూరి వారి తెలుగు సాహితి సమితి వారు అఖిల భారతీయ బ్రాహ్మణ కరివేన నిత్యాన్నదాన సత్రం వారిచే నిర్వహించబడుతున్న వేద విద్యాలయం కొరకు 11 సెంట్ల స్థలం ఉచితంగా దానం ఇచ్చి వున్నారు. సదరు స్థలం లో వేద పాఠశాల కొరకు భవనం నిర్మించి నిర్వహించాలని కోరిన్నారు. స్వామీజీ వారు మాట్లాడుతూ దైవం యొక్క ఉనికి తెలిసేది వేదం వల్లనే, మరియు విద్యదానం శాశ్వతం అని అట్టి కార్యక్రమం కరివేన సత్రం నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు. వేద పారాయణం జరుగు గ్రామం లు పట్టణం నగరం లలో శాంతి సౌభాగ్యం ఉంటుంది అని ఈ కార్యక్రమం కర్నూలు నగరం నకు గర్వకారణం అని తెలిపారు. స్థలం సేకరించి న కీశే మేడూరి



దీక్షితుల వెంకట సుబ్బయ్య, కీశే ఉప్పలూరి మల్లిఖార్జునశాస్త్రి కీశే పండుగ సుబ్బారెడ్డిల సంకల్పం ఈరోజుకు కార్య రూపం అవుతున్నం దుకు సాహితి సమితి అధ్యక్షులు కూరాడి చంద్రశేఖర్ కల్కూర ఆనందం వ్యక్తపరిచారు. స్థల దాతలు ఆశయం ఖచ్చితంగా నెరవేరు స్తాము అని కరివేన సత్రం కార్యదర్శి డా.వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జేఎస్ఆర్ కె శర్మ, వేదపాఠశాల కరస్పాండంట్ చిదంబరంరావు కరివేన సత్రం కార్యవర్గ సభ్యులు హెచ్ కె మనోహరరావు, పి హరిహరనాథ శర్మ, వర్కింగ్ కమిటీ సభ్యులు హెచ్ కె రాజశేఖర్ రావు మరియు చాలా మంది సాహితి వేత్తలు, విద్యావేత్తలు పాల్గొన్నారు. స్వామి వారు అందరికి ఫలం మంత్రాక్షతలు ఇచ్చి ఆశీర్వదించారు.



# వేసివి ఆటవిడుపు

విదేశాలకు వెళ్లిన రామ్‌చరణ్

తెలుగు చిత్ర పరిశ్రమకి కూడా వేసవి తాపం బాగా ఎక్కువైంది. అందుకే కథానాయకులు అందరూ ఈ వేసవి తాపం తట్టుకోవటానికి విదేశాలు విశ్రాంతి కోసం వెళుతున్నారు. ఇప్పుడు రామ్ చరణ్ కూడా అదే దారిలో విదేశాలకి తన స్పెషల్ విమానంలో బయలుదేరారు. ఇదే విషయాన్ని అతను తన చిత్రం ద్వారా చెప్పారు. తనకున్న ప్రత్యేక విమానంలో తన సీటుపై తన పెట్ డాగ్ కూర్చుని ఉంటే, రామ్ చరణ్ అదే సీటు అంచున కూర్చొని బయటకి చూస్తున్నారు ఆ చిత్రంలో. 27న పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న రామ్ చరణ్ ఆరోజు ఎంతో బిజీగా గడిపారు. అదేరోజు తెల్లవారుజామున తిరుపతి వెళ్లి వేంకటేశ్వరస్వామి సన్నిధిలో కుటుంబంతో సహా దర్శనం చేసుకొని అదే రోజు ఉదయం హైదరాబాదు చేరుకున్నారు. ఇక అక్కడ నుండి అభిమానులు రామ్ చరణ్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పడానికి విచ్చేస్తూనే వున్నారు.అంతకు ముందు రామ్ చరణ్, శంకర్ దర్శకత్వంలో వస్తున్న 'గేమ్ చేంజర్' సినిమా విశాఖపట్నంలో చిత్రీకరణలో పాల్గొన్నారు. ఇలా వరసగా తీరిక లేకుండా పని చేస్తూ ఇప్పుడు చిత్రీకరణకు కొంత విరామం ప్రకటించి విశ్రాంతి కోసమని విదేశాలకి పయనం అయ్యారు.

అయితే రామ్ చరణ్ కొన్ని రోజులు విశ్రాంతి తీసుకొని తిరిగి వచ్చి ఆ సినిమా చిత్రీకరణ పూర్తయ్యేవరకు పాల్గొంటారని తెలిసింది. తరువాత రామ్ చరణ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో చెయ్యవలసిన సినిమా చిత్రీకరణలో పాల్గొంటారు.

# హనుమాన్ చిత్రం ఓ అద్భుతం

## ప్రశంసలు కురిపించిన పరుచూరి - పాలాభైరవి ప్రభావం కనిపించిందని వెల్లడి

ఈ ఏడాది సంక్రాంతి బరిలో విజేతగా నిలిచి అద్భుతమైన వసూళ్లు సాధించిన 'హనుమాన్' చిత్రంపై రచయిత పరుచూరి గోపాలకృష్ణ ప్రశంసలు కురిపించారు. చిత్రంలో పాలాళభైరవి ప్రభావం ఉందని అన్నారు. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో తేజ సజ్జా హీరోగా తెరకెక్కిన ఈ సినిమాలో ఓపెనింగ్ సన్నివేశంలోని ట్విస్ట్‌ను చివర్లో చూపించారని.. దాన్ని ఎవరూ ఊహించలేదన్నారు. 'హనుమాన్'ను చక్కగా తెరకెక్కించారు. ఆయన గొప్ప దైవభక్తుడు. అలాంటి ఆయన సాయంతోనే రాముడు.. సీతమ్మను లంక నుంచి విడిపించుకున్నాడు. ఈ సినిమా చూసేటప్పుడు పురాణాలన్నీ మన మనసులో మెదులుతూ ఉంటాయి. ఎన్టీఆర్ హీరోగా వచ్చిన 'పాతాళభైరవి' స్ఫూర్తి ఇందులో కొన్ని పాత్రల్లో కనిపించింది. ఆ సినిమా స్ఫూర్తితో రూపొందించిన హనుమంతుడి కథే 'హనుమాన్'. చిన్న పిల్లాడు పెద్ద విలన్‌లను పడగొట్టినట్లు చూపించడం బాగుండదు కాబట్టి ఆ అబ్బాయికి దైవశక్తి తోడున్నట్లు చూపించారు. పాతాళభైరవి' సినిమాను ఎన్టీఆర్‌తో తీయడానికి అందరూ భయపడ్డారు. కానీ, ఇప్పుడు 'హనుమాన్'ను తేజ సజ్జాతో తీసేందుకు ప్రశాంత్‌వర్మ భయపడలేదు. అతడి ధైర్యానికి హ్యాట్సాఫ్. తన స్క్రీన్‌ప్లేపై అంత నమ్మకం పెట్టుకున్నారు. ఓపెనింగ్‌లో హీరోను చిలిపి పనులు చేసే కుర్రాడిలా చూపించడం దర్శకుడి తెలివితేటలకు నిదర్శనం. ఒక సన్నివేశంలో హీరో తన చేతులతో కొండను ఎత్తుతాడు.. అప్పుడు గోవర్ధన గిరి ఎత్తిన శ్రీకృష్ణుడిలా కనిపిస్తాడు. కొండంత బలమున్న ఈ సినిమా కథను



కూడా తేజసజ్జా తన భుజాలపై వేసుకున్నాడు. అతడిని ప్రశాంత్ వర్మ విజయంవైపు నడిపించారు. ఈ సినిమా క్రెడిట్స్ ఎక్కువ శాతం దర్శకుడికే వెళ్తాయి. పురాణాల్లోని పాత్రలన్నీ మన మనసుల్లో నిండిపోయాయి. వాటిని మనమంతా విశ్వసిస్తాం. ఆ విశ్వాసమే ప్రశాంత్ వర్మ 'హనుమాన్' తీయడానికి కారణమైంది. ఆయన్ని నమ్మిన నిర్మాతలను కూడా మెచ్చుకోవాలి. సినిమా విజయం అందులోని సన్నివేశాలపై ఆధారపడి ఉంటుంది. ఏ సీన్ తర్వాత ఏది రావాలనేది తెలిసి ఉండాలి. లేదంటే కష్టం.

ఇందులోని ఎన్నో సన్నివేశాలను దర్శకుడు తెలివిగా ముగించారు. అక్కాతమ్ముళ్ల అనుబంధం కూడా అద్భుతం. అక్క పాత్రకు ఇచ్చిన ముగింపు నేను ఊహించలేదు. దేవుడి కోసం ఈ కథను చూపిస్తున్నాడు అనుకునే సమయానికి పగ, ప్రతీకారాలను చూపించారు. అలా చూపించడం డైరెక్టర్ తెలివితేటలే. చిన్న హీరోతో పెద్ద కథను నడిపిస్తున్నా అని ఆయన అనుక్షణం గుర్తుపెట్టుకున్నారు. చివరి అరగంట ఉత్కంఠభరితంగా ఉంది. ఈ సినిమా ఇప్పటికే వందల కోట్లు వసూళ్లు చేసింది. దీని గురించి పెద్దగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే అద్భుతమైన సినిమా తీసి నేటి తరాన్ని ఆకర్షించారు' అని దర్శకనిర్మాతలకు శుభాకాంక్షలు తెలిపారు.

Printed and Published and Owned by Dr.K. HARINATH REDDY on behalf of Abhyudaya Publications, Cell : 098483 34101, Printed at Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool-518001, Kurnool Dist, Andhra Pradesh and Published From Abhyudaya Publications, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool-518001, Kurnool Dist., Andhra Pradesh, RNI No. APTEL/2012/46940, Editor : Gudur Gopal, e-mail: sreechakratelugu@gmail.com.